ఓమ్

హరిః ఓమ్

సర్వోదయ ప్రచార దీపికలు

# భారతమాత శాసనంతేని రాజ్యము

(రెండు ఉజ్జ్వల దీపికలు)



చర్ల గణపతిశాస్త్రి

మొదటి ముద్రణము 1991
ప్రతులు 1000
రెండవ ముద్రణము 1995
ప్రతులు 1000

ముద్రణ :
లలితా ఆర్టు ప్రెస్
టౌనుహాలు రోడ్డు,
విశాఖపట్నం - 1.

దొరుకు చోటు
చర్ల గణపతి శాస్త్రి
33 కిర్లంపూడి కాలనీ
విశాఖపట్నం
530023
ఫోను నెం. 575098

వెల: రూ॥ 10 - 00

# ప్రబోధము

ఈ నాటికలు 1951 లో వ్రాయబడినవి. నేటి ప్రభుత్వ విధానములు పూజ్య గాంధీజీ ఆశించిన రామరాజ్యము వైపునకే గాక విరుద్ధ దిశగా నడుచుచున్నవి. చిన్నపరిశ్రమలకు ప్రోత్సాహ మంతగాలేదు. ప్రాచీనములైన యుక్తమాదర్శము గలవిద్యలకు అధోగతి పట్టుచున్నది. ధనికులు అతిధనికులుగాను పేదలు అతిపేదలుగాను అగుచున్నారు. ఈ విషయము భారత మాత ఆవేదనలో చూపబడినది. అయితే ప్రభుత్వవిధానము లెట్లుండవలెను, అనుదానికి సూచనగా శాసనం లేని రాజ్యంలో చూపబడినవి. ప్రభుత్వములకు నడపు ప్రజలైనను వానిని గ్రహించి చిన్నని శాంతిమార్గములను అవలంబించి దేశశాంతికి తోడ్పడుదురుగాక. ఈ నాటికలు అందుకు మార్గసూచకము అగుగాక అని కోరుదుము.

1995-

విశాఖపట్నం.

ఇట్లు

సేవకుడు

వద్ది గణపతిశాస్త్రి

## ఇందు వచ్చు పాత్రలు

1 భారతమాత

2 శాంత
3 సరోజిని        భారతస్త్రీలు
4 మహాలక్ష్మి

5 శ్యామరావు .... భూస్వామి

6 రామారావు .... ఒక పెద్దమనిషి

7 ఆనందుడు
8 కాంత        స్వయం సేవకులు

మంత్రి, కార్యదర్శి, కవి, నటకుడు, స్త్రీలు మొ॥

# భారతమాత

## (నాటిక)

మొదటి దృశ్యము.

---

నాంది

* ఇలను ప్రజలకు శుభములు గలుగుగాక
ఇల ప్రభువులు న్యాయముగ పాలింతురుగాక
బ్రహ్మవిదులకావులకు మేలగును గాక
ఎల్లలోకములకు సౌఖ్యమెసగుగాక.

నాందికి చివర

(జుట్టు విరబోసికొని చింపిరి గుడ్డలతో భారతమాత ప్రవేశించును.)

భారతమాత :— నా ముద్దుబిడ్డ గాంధి తపస్సు సాధనల ఫలితముగా నేటికి జైలునుండి విడుదలైతిని. అబ్బా! యీ నూట యేబది సంవత్సరాలు జైలులో తిండి తిప్పలు లేక స్వేచ్ఛ లేక క్రుస్సిపోతిని. నా విడుదల కోసము ఝాన్సీలక్ష్మి మొదలైన వీరనారీమణులు తిలకు, భగత్సింగు, సి. ఆర్. దాసు, లజపతిరాయి, ప్రకాశము, పొట్టి శ్రీరాములు మొదలైన వీరులు తమ రక్తము ధారబోసి ప్రాణాలు గోల్పోయిరి. (తన శరీరముపైపు చూచుకొని యుద్రేకముతో)

అబ్బా! నా యీ చక్కని శరీరము చిక్కి శల్యమైపోయినది. నా వస్త్రములు చిరిగిపోయినవి. తిండి

---

* ఇది 1955 వ సం॥ నాటి రచన.

లేదు. ఒంటియందము మాసిపోయినది. నన్ను జైలులో పెట్టి నా పిల్లల విజ్ఞానమును ఆశ్రమాలను, గురుకులాలను, వృత్తులను ఆహారమును, శాంతమును సౌందర్యమును వికృతము చేసి ధ్వంసము చేసిరి. ఎందరెందరు త్యాగము చేసిరి. ఎందరెందరు ప్రాణాలు విడిరి. ఎందరెందరు తమ యాస్తులు సర్వము పోగొట్టుకొనిరి. చివరకు ఈ గాంధి నా జైలు విడిపించినాడు. ఈ గాంధి యడుగు జాడలలో నడచి కాంగ్రెసు యోధులు నా దాస్య విముక్తి చేసిరి. ఇంతటి ముందిపైన నా పిల్లలకు పూర్తిగా విద్య అన్నము నీళ్ళు బట్ట ఇండ్లు ఇప్పించి నా పూర్వ సౌందర్యమును నా విజ్ఞానమును నా యున్నతిని తిరుగ సంపాదింతును గాక. నా పిల్లలు ఇండ్లు లేక చింపిరి గుడ్డలతో మురికిపాతలతో చింపిరి తలలతో తిరుగుచు వళ్లుబడి పోయి ఎముకల పంజరాలతో గుంటలైన కళ్ళతో దిగాలుపడిన మొగములతో జాలిగాం జూచుచుండ అబ్బ! సహించలేను. నా గుండె తరుగుకొని పోవుచున్నది. ఎంతకాలము వీరి దీనావస్థలను జూడగలను. ఎంతకాలము ఊరక చూచుచు కన్నీరు కారుచుండగలను. ఇంక నా పిల్లల కష్టములు తీరినవి. (తెరవైపు చూచి) ఓ బిడ్డలార! ఏడవకుడు. మనము జైలునుండి విముక్తులమైతిమి. మనకు మంచి రోజులు వచ్చినవి. మన దాస్యము బాపిన మీ బాపూజీ గాంధి చూపిన మార్గమున నడచుకొని మీ దేశమును తిన్నగా దిద్దుకొనుడు. ఓ కాంగ్రెసు యోధులారా! పెబాసు! మీరు లాఠీ దెబ్బలు తిని జైళ్ళకుపోయి సర్వస్వము ధారపోసి నా దాస్యమును నా బిడ్డల దాస్యమును పారద్రోలితిరి. మీరు వీరపుత్రులనిపించుకొన్నారు. ఇంక మీ యన్న గాంధి చెప్పినట్లు నడచు

కాని మీ తమ్ముల దీనావస్థలను బాపుడు. వాళ్ళ కింత కంది నీళ్లు బట్ట గూర్చి చిక్కి బక్కయైపోయిన వారి శరీరములకు పుష్టి గూర్చుడు. వారి మురికి బట్టల విప్పించి తలంటు పోసి నూనె రాసి వారి మెత్తని కురులను దువ్వుడు. ఈ పాటికి వారి గుడిసెలు మురికి కాల్వలు పూడ్చిపెట్టి విశాలమైన ఇండ్లను గట్టుడు. ఈ పనికి మాలిన గుమాస్తా చదువులు కట్టిపెట్టించి విజ్ఞానము ఆత్మోన్నతి త్యాగము గలిగించు విద్యలను పునరుద్ధరింపుడు. ఈ నకిలీ గురుకులాలు ఆశ్రమాలు మూయించి సరియైన గురుకులాలు ఆశ్రమాలు స్థాపింపుడు. అబ్బా! ఇన్నాళ్ళు జైలులో పడి మగ్గిపోతిని. ఆకలి వేయుచున్నది. ఈ మురికి బట్టలు నాకు సిగ్గు కలిగించుచున్నవి. ఇప్పుడే పోయి విశ్రాంతి తీసికొందును. నా కాళ్ళు నిలబడకున్నవి. తల తిరుగుచున్నది ఈ స్వాతంత్ర్యముతో నా కష్టములన్నీ తీరవల్లె. ఇంక నా పిల్లలను ఓదార్చుదును. వారి జాలి కళ్ళలోని దైన్యమును పోగొట్టి వారి ముఖములలో తాండవించెడి యానందమును పంచుకొని యానందింతును. ఇదిగో ఇప్పుడే పోయి ఏడ్చి కుమిలి నిరాశతో దిగాలుపడిన బిడ్డలను ఓదార్చుదును. బిడ్డలారా! విచారింపకుడు. మీ కష్టములు గట్టెక్కినవి. ఇదిగో వచ్చుచున్నాను.

(నిష్క్రమించును.)

— () —

## రెండవ దృశ్యము

—•—

(శాంత సరోజిని మహాలక్ష్మి బిందెలతో ప్రవేశింతురు.)

శాంత :– ఏమే సరోజినీ! అంత తొందరగా వెళ్ళుచున్నావేమిటి? కళ్ళు నెత్తిమీదకు వచ్చాయా ఏమి. అవును మీ భర్తగారు ప్రెసిడెంటుగా మరి.

సరోజిని :– నా భర్తగారు ప్రెసిడెంటుగారైతే నాకు పొలికిం దేమిటి? వారు ప్రెసిడెంటుగారైతే నేను నీళ్ళు తెచ్చుకోడము వంట చేసికోడము తప్పుతుందా? పైగా ఈ ప్రెసిడెంటుగిరి వచ్చినప్పటినుంచి వచ్చేవాళ్ళకు పోయేవాళ్ళకు వంట చేసి పెట్టలేక చచ్చిపోతున్నాను.

మహాలక్ష్మి :– అయితే సరోజినీ! నీకు కూడ ప్రెసిడెంటుగిరి రాలేదనా ఏమిటి ఈ బాధ. మొగాళ్ళు ప్రెసిడెంట్లు అయి ఇంత పొలికిం చారు. ఇంక మన ఆడవాళ్ళకు ప్రెసిడెంటు గిరి రాలేదని మనము పొలికించేది లేకపోయిందని ఏడవడ మెందుకు?

సరో :– ఓసీ! మహాలక్ష్మీ! నీ స్వభావ మెప్పుడూ ఇంతే. ఏవో అర్థాలు తీస్తూనేయుంటావు.

శాంత :– అవును, గాంధీ మహాత్ముని పుణ్యమా అని మనకు స్వరాజ్యము వచ్చినది. మన వాళ్ళంతా ప్రెసిడెట్లు,

## రెండవ దృశ్యము

(శాంత సరోజిని మహాలక్ష్మి బిందెలతో ప్రవేశింతురు.)

శాంత :- ఏమి సరోజినీ, అంత తొందరగా వెళ్ళుచున్నావేమిటి? కళ్ళు నెత్తిమీదకు వచ్చాయా ఏమి. అవును మీ భర్తగారు ప్రెసిడెంటుగా మరి.

సరోజిని :- నా భర్తగారు ప్రెసిడెంటుగారైతే నాకు పాలికిం చేమిటి? వారు ప్రెసిడెంటుగారైతే నేను నీళ్ళు తెచ్చుకోడము వంట చేసికోడము తప్పుతుందా? పైగా ఈ ప్రెసిడెంటుగిరి వచ్చినప్పటినుంచి వచ్చేవాళ్ళకు పోయేవాళ్ళకు వంట చేసి పెట్టలేక చచ్చిపోతున్నాను.

మహాలక్ష్మి :- అయితే సరోజినీ, నీకు కూడ ప్రెసిడెంటుగిరి రాలేదనా ఏమిటి ఈ బాధ. మొగాళ్ళు ప్రెసిడెంట్లు అయి ఇంత పాలిస్తారు. ఇంక మన ఆడవాళ్ళకు ప్రెసిడెంటుగిరి రాలేదనీ మనము పాలికించేది లేకపోయిందనీ ఏడవడ మెందుకు?

సరో :- ఓసీ, మహాలక్ష్మీ! నీ వ్యంగ్యభావ మెప్పుడూ ఇంతే. ఏవో అర్థాలు తీస్తూనేయుంటావు.

శాంత :- అవును, గాంధీ మహాత్ముని పుణ్యమా అని మనకు స్వరాజ్యము వచ్చినది. మన వాళ్ళంతా ప్రెసిడెంట్లు,

## రెండవ దృశ్యము

స్త్రీలందరు మంత్రులు అయితే మనం స్వాతంత్ర్యము ఎందుకు రాకూడదు.

మహాలక్ష్మి:- అవును. ఎందుకు రాకూడదు అని కాదు. మా గాంధీమహాత్ముడు సర్వస్వం ధారపోసి స్వరాజ్యము తెప్పించి కష్టాలను సుఖముగా గడపకండని బీదలను కనికరించమని చెప్పిపోయాడు. ఇంతగా స్వరాజ్యం తెప్పిస్తే చివరకు ఈ యన్నదమ్ములు మతములకు పేరు పెట్టుకొని కొట్టుకొంటూ స్వరాజ్యం తెప్పించిన యామహాను భావుని చేతులార చంపి తీరని పుణ్యం కట్టుకున్నారు. కానీ యిప్పుడు మనవాళ్ళు ప్రెసిడెంట్లు మెంబర్లు మంత్రులు అయినారు గదా. మనగ్రామాలను బీదలను బాగుచేస్తే ఎంత బాగుంటుంది.

సరోజిని:- ఆ బాగా ఉండ తేం. ఈ యుద్ధమైన వాళ్లందరికు చాకిరీ చెయ్యడమేనా ఏమిటి మా పని. మాకింకేమి పనులు లేవా?

శాంత:- కుటుంబంలో పిల్లలను బాగుచేయడానికి యువతులు తాము ఎంత బాధ్యత వహిస్తారో అంతకంటె ఎక్కువ బాధ్యత వహించి గ్రామాలబాధ్యత, శుభ్రత, ఆరోగ్యము అన్ని విషయాలను చక్కగా చూచుకొని తనగ్రామాన్ని కుటుంబం క్రింద చూచుకొనేవాళ్లే యీ పదవులో ఉండాలి.

మహా:- ఏ పనులు లేనివాళ్లే ఈ పనులు చేయుటకు పదవుల్లో చేరాలి. ప్రెసిడెంటుగిరిఅంటే కుర్చీపై కూర్చుండడం కాదు.

సరో:- ఏమో బాబు ప్రెసిడెంటుగిరి వచ్చినదగ్గరనుంచి అన్నీ కష్టాలే, మా బంధువులుకూడ ఇంటికి రావడం మానేశారు.

శాంత:- అవును. మనదేశ దౌర్భాగ్యం ఇదే. మంచి కోసం చేస్తే చెడుగు సిద్ధమవుతుంది. ఎవడో యుక్తముడు ప్రెసిడెంటు అయి గ్రామాలు బాగుచేయడానికి పూనుకుంటేచాలు. ఎందుకిన్ని గొడవలు. అసలు మనవారు గ్రామాన్ని దేశాన్ని బాగుచేయుడంకోసం కాక స్వలాభానికే పదవుల్లో ప్రవేశిస్తున్నారు. అందువల్ల ఇవన్నీ జరుగుతున్నాయి. పూర్వం మనపంచాయితీలు ఇలాగే ఉండేవా?

మహా:- మనుష్యులకు బుద్ధిలేకపోతే సరి. ఇలాగే ఉంటాయి ఇప్పుడు ప్రభుత్వం చేస్తున్నది మనవాళ్ళే. అయినా మన గ్రామాలస్థితి ఏం మారింది.

శాంత:- మనం ఓర్పుతో ఉండాలి. కొన్ని వందల ఏండ్లనుంచి వస్తూన్నస్థితి ఒక్క నిముషంలోనే మారిపోతుందా?

మహా:- నీవు ఓర్పు ఓర్పు అని అంటావు. ఉండడానికి ఇల్లు తినడానికి తిండి సరిగా లేనివాళ్ళకు ఓర్పు ఎక్కడనుంచి వస్తుంది. మనకు స్వరాజ్యం వచ్చి అప్పుడే పుష్కరం దాటింది. అయినా మనజీవనం ఆర్థికస్థితి ఏమీ మారలేదు.

## నా లు గ వ దృ శ్య ము

శాంత:- మనవాళ్ళు అనేక ప్రణాళికలు వేస్తున్నారు. ప్రాజెక్టులు కడుతున్నారు. ఎలక్షనులు చేయిస్తున్నారు. సంక్షేమ సంస్థలు స్థాపించారు. భూసంస్కరణలు చేస్తున్నారు.

మహా:- అవును. అన్నీ స్థాపించుతున్నారు. అవన్నీ ఎవరికి ఇందులో బీదలకు పనికి వచ్చేవి ఏమైనా వున్నాయా?

సరోజినీ:- మీరు మీరు చదువుకున్న వాళ్ళు ఏవో రాజకీయాలు. మాటాడుతుంటారు. నా కర్థంకాదు.

మహా:- అర్థం చేసికోవాలి.

సరో:- ఇంక అర్థం చేసికొంటాను. చదువేదైనా ఏడిస్తేనా?

మహా:- ప్రెసిడెంటుగారి భార్యవుగదా. వంటకెవరినైనా పెట్టుకొని చదువుకోరాదూ!

సరో:- బాగానే వుంది. మా ప్రెసిడెంటు గిరీ. వేళకు వంట కాకపోతే నాపాట్లు దేవుడికే ఎరుక. (ఆకాశము వైపు చూచి) అయ్యో! మరిచాను. అప్పుడే తొమ్మిదిన్నర అయింది. వంట చేసికోవాలి. ఈ కబుర్లింక చాలు త్వరగా నేను పోవాలి. మీరు సావకాశంగా మాటాడుకోండి.

శాంత:- మేము మాత్రము వంట చేసికోనక్కరలేదా. పద వండి పోదాము. (నిష్క్రమింతురు)

[] ० []

8

## మూడవ దృశ్యము

(తెరగతువెత్తుసరికి ఘూ[illegible] [illegible]. [illegible]
శ్యామరావు గాంధి టోపీతో కుర్చీమీద కూర్చుండి ఆలో
చించు చుండును.)

శ్యామరావు:- (స్వగతము) ఔను ! ఇలాగే చేయాలి. కాలాన్ని బట్టి మారకపోతే మనమెందుకూ పనికిరాము. ఇది [illegible] [illegible]. ప్రజాస్వామ్య [illegible] [illegible] పెట్టిన మహారాజుల్ని ఎన్నోలేక ప్రజలు ప్రతికూలైరి. చివరకు వారి ధరావత్తులుకూడ దక్కలేదు. వారి పేరూ పోయింది. ధనమూ పోయింది. కాంగ్రెసువారి పరిపాలనలో మహారాజులు నవాబులు పోయారు. ఇంక [illegible] పెద్దపెద్ద [illegible] [illegible], [illegible] [illegible] నకపోతే మా పనికూడ అలాగే అవుతుంది. మేమిప్పుడు కాంగ్రెసులోచేరి కాంగ్రెసును వశపరచుకోవాలి. మేము మంత్రివర్గము, మంత్రులము కావాలి. [illegible] [illegible] గాంధీ [illegible]. అవసరమైతే పాత [illegible] కాంగ్రెసువారికి [illegible] [illegible] [illegible] ధనము వెదజల్లి [illegible] [illegible].

(ఇంతలో రావుసాహేబు రామారావునాయుడు తలపాగ
ధరించి ప్రవేశించును.)

రామా:- ఏమండోయ్ శ్యామరావుగారు నమస్తే. ఏదో దీర్ఘంగా ఆలోచిస్తున్నారు.

## మూడవ దృశ్యము

శ్యామా:- (చూచి) ఓహో రామారావు నాయుడుగారా! నమస్కారమండి. ఏమి టీఖాదీ వేషం.

రామా:- ఏ ముందండి. ప్రభుత్వాలు మారాయిగదా. వాటితో బాటు మనంకూడా మారకపోతే లోకం ఏమంటుంది. వీరికి లోకానుభవం తక్కువంటుంది. ఇది వరకు మేము రాజభక్తులంగదా. "యథారాజా తథాప్రజా" రాజ ఏలాగో ప్రజలూ అలాగే, అన్నారు పెద్దలు. ఇది వరకు ఇంగ్లీషువారు పరిపాలించినప్పుడు వారివేషాలు వేశాము వారిమీద భక్తిచూపి వారి యాజ్ఞప్రకారం మెలిగాం. "నావిష్ణుః పృథివీపతిః" రాజుసాక్షాత్తు విష్ణువుగదా. ఇప్పుడు కాంగ్రెసువారు ప్రభుత్వంలోకి వచ్చినపుడు వారిమీద భక్తి చూపకపోతే మనము రాజద్రోహులము గామా మరి.

శ్యామా:- ఓహో! మంచి యెత్తే యెత్తారు. అయితే మీరంతా ఇలా లోకానుభవంతో ఉంటే మేము మాత్రం లోకానుభవం లేకుండా ఉంటామా? మేముకూడా ప్రజాప్రతినిధులమవుతాము. మేమూ ప్రజాసేవలో నిమగ్నులవుతాము.

రామా:- ఆహా! అయితే మీరూ రంగు ఫిరాయించారన్నమాట.

శ్యామా:- కాకపోతే మరేమిటి. ఇలా కాకపోతే మన గౌరవం మన భూములు మట్టిలో గలిసిపోవా? అయితే రావుసాహెబు నాయుడుగారూ! ఇప్పుడు మేమువిమిచేయాలో చెప్పండి.

10



రామా:- సరే కానీండి. ఇంక నన్ను రావుసాహేబు అని పిలవకండి. నేను ఆ పాడు బిరుదు విసర్జించి చాలకాలమైంది.

శ్యామా:- సరే ఇంకనేమి, మీరు ప్రజాసేవ చేయడం అప్పుడే మొదలు పెట్టారన్నమాట.

(సూపరింటెండెంటు పోలీసుతో ప్రవేశించును)

సూప:- హలో జమీందారుగారు! గుడ్‌మార్నింగ్ సార్ ఇదిగో రామారావు నాయుడుగారు కూడా ఇక్కడే ఉన్నారే.

శ్యామా:- ఓహో! సూపరింటెండెంటుగారా! దయచేయండి ఏమిటి విశేషాలు.

సూప:- ఏమున్నవండి మేము రాజభక్తులంగదా! మా జీవితాలన్నీ శాంతి చేకూర్చడానికి అంకితమయాయిగదా.

రామా:- అవును. సూపరింటెండెంటుగారు! మీరు శాంతిచేకూర్చుతూ వుంటారు. మేము ప్రజలలో న్యాయాన్యాయాలు తీర్చుతూవుంటాము, మేమున్నూ మాత్రము తక్కువ వారమా.

సూప:- రామారావుగారూ! అవును మనము చేసేదంతా ప్రజాసేవయే, మొన్నటివరకు మీరు రావుసాహేబులు ఈరోజు కాంగ్రెసు యోధులు.

రామా:- కాకేమండి. మనమంతా ఒక్కటి కాటికివెంబడిక వాళ్ళము మొన్నటివరకు కాంగ్రెసు వారిపై లాఠీచార్జి చేసి వాళ్ళను జైళ్ళకు పంపాము. సూపరింటెండెంటుగారూ నాము ఈవేళ కాంగ్రెసు వారి క్రిందపనిచేస్తు ప్రజాసేవ, శాంతి శాంతి అంటూవుంటాము.

సూర్య:- అవునండి మేము రాజభక్తులము. అప్పుడు ఇంగ్లీషు వారు రాజులైతే ఇప్పుడు కాంగ్రెసువారు రాజులు. ఎవరు రాజులైతే వారిపై భక్తితోనుండి ప్రజాసేవ చేయడమే మావిధి.

శ్యామ:- మనము ఒకరినొకరు ద్వేషించుకొని లాభంలేదు. కాలగతిని బట్టి మారాలి. ఏ ఎండకా గొడుగు పట్టక పోతే మన్ని లోకం ఏమంటుంది. లోకానుభవం లేని వాళ్లంటుంది.

రామ:- అవును, అయితే మీరిప్పుడు ఓటు సంపాదించి ఎన్నికలలో కొల్లగొని మంత్రిపదవులను పొందవచ్చన్నమాట.

శ్యామ:- అందుకు సందేహ మేముంది. ఎప్పుడూ ధనానిదేగదా రాజ్యం. అప్పుడూ మాదే పలుకుబడి. ఇప్పుడు సరే ఈ మీరకాంగ్రెసుకు ఎన్నికల ప్రచారానికి ధనంకావాలి గదా.

రామ:- ఆనాడు మీరు జమీందారులు. మేము రావుసాహెబులం. మనమే మళ్లీ మారువేషాలతో సిద్ధం.

శ్యామ:- అవును, అంతే; మనమంతా ఆ ప్రయత్నములో ఉందాం. మనమే గదా దేశోద్ధారకులం.

సూర్య :- వెళ్లవండి ఇంటికి పోదాం

రామ :- నాకు కూడ సెలవిప్పించండి మళ్లీ కలుసుకుందాం.

శ్యామ :- సరే నమస్కారం మళ్ళీ కలుసుకుందాం.

[అందరు నిష్క్రమింతురు]

## నాలుగవ దృశ్యము

[భారతమాత ఆలోచనతో ప్రవేశించును]

భారతమాత :_ నాముద్దు కుమారుండు గాంధీ తన జీవితమంతా తన తల్లి దాస్య విమోచనము కోసము సమర్పించి విశ్రాంతి తీసికొన్నాండు పాడైపోయిన గ్రామాలను బాగు చేయడానికి నా బిడ్డలు శాసనము చేత ధరించి పూనుకొన్నారు. ఇంత దేశమును స్వర్గముగాఁ జేయాలి. ఈ దేశములోని జనులందఱును నాబిడ్డలే. మతము వేషము మార్చుకొన్నంత మాత్రమున నా బిడ్డలు కాకపోరు. తామందఱు ఒక తల్లిబిడ్డలమని అన్యోన్యము సుఖముగా నుండవలయు నని తెలియక పోరాడు కొనుచున్నారు దాస్యశృంఖలాలనుండి విడివడిన తర్వాత నా బిడ్డలు ఎట్లున్నారో తెలిసికొని రమ్మని పంపిన శాంత ఆనందుండు ఇంకా రాలేదు.

(కుమారి శాంత ప్రవేశించును)

శాంత:_ అమ్మా! నమస్కారము.

భారత:_ అమ్మాయి శాంతా! ఏమిటి వార్తలు. మన వారి ప్రభుత్వ మెట్లున్నది? అన్ని సంగతులు చూచివచ్చితివా?

శాంత:_ అమ్మా! అన్నియుఁ జూచివచ్చితిని. మన స్వతంత్ర భవనా లన్నింటిమీఁద జాతీయ పతాకములు ఎగురు చున్నవి. గవర్నరులు, మంత్రులు మనవారె.

భారత:_ సరే బాగున్నది. కాని మనము చూడవలసినది, ప్రభుత్వ భవనాలు, పట్టణములు, హైరోడ్లు కావు. మన దేశానికి హృదయమైన పునాదులైన పల్లెటూళ్లు ఎట్లు

న్నది. భవనాలు నిర్మించుటలో, సిరిసంపదలు గూర్చుటలో పాడిపంటలను పెంచుటలో తోడ్పడే బీదలయిళ్లూ, వారిస్థితిగతులూ ఎట్లున్నదీ _ మనము చూడవలసియున్నది.

శాంత:_ అవును. అవికూడ చూచి వచ్చితిని. బీదల పరిస్థితులలో మార్పేమియు గానరాదు. ఏవో కొందరు బాలబాలికలకు ఉచితంగా భోజనంపెట్టి, ఉచితంగా చదువు చెప్పించుచున్నారు. అంతకు తప్పితే వారిస్థితి ఏమి బాగుపడినట్లు తోచదు. వారికి భూములు లేవు. ఏడాది పంటల రోజుల్లో నాలుగైదు నెలలు కూలితక్క మిగతా కాలము కూలికూడ దొరకుటకష్టముగా నున్నది. ఇంగ్లీషు వారి కాలములో వలెనే మిల్లులు ఆ బీదల పనిపాటలను కొట్టి బెట్టుకొన్నవి.

భారత:. మనవారు చిన్న చిన్న కుటీరపరిశ్రమలకు ప్రోత్సాహమిచ్చుచున్నారని వింటినే!

శాంత:_ అవి సముద్రములో కాకిరెట్టలాగున్నవి. గాంధీ యనుచరులను చెప్పించు కొనుటకును వీరి కన్నీళ్లు తుడుచుటకును గాక అంకెందుకును గావు.

భారత:_ అంతేనా, విదేశీయులు మనవారికి ఉద్యోగాలిచ్చినట్లు ఈ కాంగ్రెసువారు తమ తమ్ములకు ఏదో యింతముష్టి వడవేయు చున్నారన్నమాట. ఈ ప్రభుత్వమునకు సిరిసంపదలకు పునాదులెవరో గుర్తించనే లేదా! అసలీ రాజ్యమునకు బీదలే రాజులని వారిపనులు చేసిపెట్టుటకై ఈ మంత్రులు వారి సేవకులని గుర్తించ లేదన్నమాట

14



శాంత:- అంతే. అట్లే జరుగు చున్నది.

భారతి:- ఆహో! ఏలత కష్టము. ముద్దుబిడ్డ గాంధీజీ చేతికి స్వరాజ్యము అప్పగించి బీదసోదరుల కష్టములను తీర్చ మని చెప్పిపోగా వీరు చేసిన దిదేనా? సరే నీవుపోయి విశ్రాంతి తీసికో. వారి వంతు నేను కనుగొందును.

శాంత:- తల్లీ! సెలవు, నమస్కారము. (నిష్క్రమించును)

భారత:- నా బిడ్డలు అధికారము చేతికిరాగానే తమ సోదరుల కష్టములను బోగొట్టక స్వార్థములో బడిపోయిరి. అక్కటా నా దీనులగు బిడ్డలను పరాయివారు చూడక అష్టకష్ట ములపాలు చేసినారని పోనీ మనకు దాస్యము పోయి నదిగదా ఇంక తమసోదరుల చేతిలో బాగుపడుదు రను కొంటిని. కానివీరును పరాయి వారివలె తమసోదరులను జూడసాగిరి కటకటా!

(ఆనందుడు ప్రవేశించును)

ఆనందుడు:- అమ్మా! నమస్కారము.

భారత:- నాయనా ఆనందా, ఏమి, మనవారి పాలన యెట్లున్నది? అన్నిటికి మూలమైన విద్యావిధానములో ఏమైనమార్పు వచ్చినదా?

ఆనం:- అమ్మా విదేశీయులు పెట్టిన పద్ధతి మంచిది కాదం టారు. కాని ఆ గుమస్తా విద్యలను మాన్పించలేదు. చిన్న చిన్న పరిశ్రమలను కల్పించి వృత్తులు కల్పించ వలెనని ఉపన్యాసాలు గొట్టుదురు. కాని పిల్లలను పెంచు

చూచే యున్నారు. ఒక ప్రక్క దంపుడు బియ్యము తిన కూడని కరవు ప్రాంతాలు వేయించుచుందురు. ఇంకొక ప్రక్క చిన్న మిల్లులకు లైసెన్సు లిచ్చుచునే యున్నారు. చేనేతబట్ట ఖద్దరు పోషించాలంటారు. బట్టలమిల్లులకు అనుమతి యిచ్చుచునే యున్నారు. ధనము, పదవులు, మిల్లులు అన్నీ ధనవంతులచేతిలోనే వున్నాయి. బీదల కేమియు సాయాలు లేవు.

భారత:- అయితే విదేశ ప్రభుత్వానికి స్వస్తి చెప్పినా విదేశ ప్రభుత్వ పద్ధతులు మారలేదా?

ఆనందుడు:- అవును అమ్మా! మహర్షులు చూపిన యాధ్యాత్మిక జ్ఞానము త్యాగము లేదువరిగదా ఇప్పుడు చదువు అంటే ధనసంపాదనకే. ప్రతివానికి ఉద్యోగమునకు ధనమునకు బెంగ. దానములు ధర్మములు లేవు. గురుకులములు ఉన్నవి నకిలీవి. పేరుకే అవి నేతిబీరకాయలు. ఆశ్రమములు పోయినవి గదా? వానికి బదులు గుమస్తా విద్యలు నేర్పు పాఠశాలలే నడపబడుచున్నవి. స్వార్థపరులు ఐశ్వర్యవంతు లగుచున్నారు. ధనికులు ఇంకా ధనికులు; బీదలు ఇంకా బీదలు అగుచున్నారు. నిజమైన త్యాగుల కిప్పుడు స్థానములేదు. వంచకులదే పలుకుబడి.

భారత:- ఆహా! ఇట్లగునని యెన్నండును తలంచలేదు. సరే, కానిమ్ము, పన్నులు, భూసంస్కరణలు ఎట్లున్నవి?

16



ఆనందుడు:- చిన్న రైతులు వారు వేయు పన్నుల భారము మోయజాలకున్నారు. స్వార్థపరులు తమ భూములు తమలో తాము పంచుకొనుట కవకాశము కలుగునట్లు శాసనములతోను, ఆలోచనలతోను కాలము గడిపినారు. తగిన పరిహార మిస్తేకాని పెద్దభూస్వాముల భూములు బీదల కివ్వరాదని శాసనం చేశారు.

భారత:- అవును. బీదలస్థితిని గుర్తించని స్వార్థపరుల పద్ధతులు ఇట్లే యుండును. సరే కానిమ్ము. నీవుపొమ్ము. నేనుపోయి బోధించి చూచెదను.

ఆనం:- అమ్మా! సెలవు. నమస్కారము.

భారత:- మంచిది.

(తెర వ్రాలును.)

[] o []

## అయిదవ దృశ్యము

(మంత్రి కుర్చీమీఁదఁ గూర్చుండును. ప్రక్కనే బల్ల దానిపైని కాగితములు కాఫీపాత్ర యుండును.)

మంత్రి:- [కాఫీ త్రాగుచు] మేము ప్రభుత్వము చేపట్టిన తరువాత వేసిన ప్లానులకు లెక్కలేదు. జమీందారుల భూములు లాగివైచి రైతుల కిచ్చివైచితిమి. సంస్థానములన్నిటిని ఒక త్రాటిక్రింద వచ్చునట్లు చేసితిమి. ఇప్పుడు మొదటి పంచవర్ష ప్రణాళికపూర్తియయినది. రెండవ ప్రణాళికనుగూర్చి పెద్దపెద్దవారు మెచ్చుకున్నారు. మన దేశములో పెద్ద పరిశ్రమలు వృద్ధికావాలి. మూడవ ప్రణాళికలో నిరుద్యోగుల సమస్య తీరుటకు పునాదులు వేసితిమి ప్రాజెక్టులు, గ్రామాలలో విద్యుచ్ఛక్తి అభివృద్ధి చేయుటకు పూనుకొంటిమి. ఏమి యింకా కార్యదర్శి రాలేదే.

[కార్యదర్శి ప్రవేశించును. చేతిలో కాగితము లుండును.]

కార్యదర్శి:- నమస్కారమండి.

మంత్రి:- నమస్కారము. ఏమి మన ప్రణాళికలనుగూర్చి ప్రజలేమని చెప్పుకొను చున్నారు.

కార్యదర్శి:- మీరు ప్రభుత్వమును స్వీకరించినను భూలోక స్వర్గము సిద్ధించక పోవునా? ఏదో మూర్ఖప్రజలు ఏవేవో చెప్పుకుంటూ వుంటారు. వాళ్ల మాటలతో మన కేమిలెక్క. మనవిధి మనము చేయడమే.

మంత్రి:- అవును అంతే. సరేగాని టపాఏమి ?

కార్యదర్శి:- ఏమున్నది. భూములు లేవు యిప్పించండని.
ఇండ్లకు స్థలములు గ్రాంటుచేయుమని, వృత్తులు పోషిం
మని యింకా ఏవేవో దరఖాస్తులు వస్తూనేయుంటాయి.

మంత్రి:- మంత్రి పన్నులువేస్తే వేశారంటారు ఎప్పుడు బడ్జెట్టు
లోటే. వచ్చిన సొమ్ము ప్రాజెక్టులకు జీతాలకు చాలదు
మూడవ పంచవర్ష ప్రణాళికలో కొన్ని వందలకోట్ల రూపా
యలుఅప్పుతేవాల్సి వస్తోంది. ఏమున్నదిమూర్ఖప్రజలకు
[తల విరబోసుకొని భారతమాత ప్రవేశించును.]

భారత:- అవును వాళ్లు మూర్ఖప్రజలు. మనము విద్యావంతు
లము. అట్టి వాళ్ళకు ప్రతినిధులైన మీరెవరో. ఆ ప్రజల
వైపు చూడుడు. ఇండ్లులేక ఒంటినిండ బట్టలేక ఎట్లు
న్నారో! వారి పిల్లలను చూడుడు. చింపిరితలలతో
మురికి బట్టలతో ఊసరపొట్టలతో నెల్లుపొట్లు పడుచున్నా
రో, మీకు హృదయములు లేవా ?

మంత్రి:- ఎవరునీవు? నీ మాటలేమిటో నాకు అర్థముగుటలేదు.

భారత:- నే నెవరినా? భవనాలలో ఉద్యోగములతో కులుకుచు
మీకు నే నెవరినో ఏమి తెలియును. నిన్న మొన్నటి
వఱకు బీదప్రజలకు చేసిన వాగ్దానములు మఱచిపోయిన
మీకు నా మాటలెల్లు అర్థమగును. నేనా ఈ భారత
ప్రజల తల్లిని. ఈ బీదలు నా బిడ్డలు. నీ సోదరులు
ఇండ్లు లేక తిండిలేక యల్లాడుచున్నారే.

మంత్రి:- ప్రభుత్వ వ్యవహారములు ఆడవాళ్ల కేమి తెలియును.
పెద్దపరిశ్రమలు ప్రాజెక్టులు కట్టించి దేశమును భూలోక

స్వర్గముగా చేయసంకల్పించిన మా ప్లానులు ఆడవాళ్ళ కెట్లు అర్థమగును. భూసంస్కరణలు చేసివైచినాము గదా.

భారత:- అవును. బిడ్డలు దీనాలాపములతో అలమటించు చుండ కండ్లు గుంటలుపడి నిరాశతో కృంగిపోవుచుండ కన్నీరు మున్నీరుగా ఏడ్చుచుండ నా హృదయము తరుగుకొని పోవుచున్నది. తల్లి హృదయములోని వేదన నీవెట్లు తెలిసికొనఁగలవు? తిండి బట్ట ఇండ్లు లేక మలమల మాడిపోవుచుండ ఈ విద్యుచ్ఛక్తి ఎవరికి? దేశములోని ప్రజలు పనిపాటలు లేక అల్లాడుచుండ వారివృత్తులు పోగొట్టి ఈ పెద్దపరిశ్రమలు వారిని ఇంకను దరిద్రులను జేసి చంపుటకుఁగాక మరెందుకు? తిండి యిండ్లు ఉన్నఁగదా మీ ప్లానులు. కడుపునిండని వారికి తిండి బట్టలు గూర్పుడు, భూములిప్పింపుఁడు. ఇండ్లుగట్టింపుడు.

మంత్రి:- (గుమాస్తాతో) ఏవీ కాగితములు ఇటుతెమ్ము. "ఇది ప్రజాస్వామిక ప్రభుత్వము" అని "ప్రజాప్రతినిధులు ఒప్పుకొంటేగాని అన్నీ సరిగా జరుగుటకు వీలులే"దని యీ యాడవాళ్ళకు తెలియదు. ఈ యాడవాళ్ళమాటలు ఇలాగే యుంటాయి. మనము పోవుదము రమ్ము.

[గుమాస్తాతో నిష్క్రమించును]

భారత:- మా దీనాలాపములు మీ చెవులకు ఎక్కవు. మీ పిల్లలకు ఈ పరిస్థితి వచ్చినపుడుగాని ఈ పేదల కష్టములు అర్థముగావు. ఈ ధనికులు పెద్దపెద్ద భూస్వాములు పరిశ్రా

౨౦



ప్రతినిధులా! ఎన్నాటి వఱకు స్వార్థపరులై యుందు వారలా ప్రజాప్రతినిధులు! అదిగో నా శిష్యులు నిలువ నీడలేక జాలిగొలిపే చూపులతో నిరాశతో కృంగిపోవు చున్నారు. ఇంక ప్రతీకారమంట! వీరిసంగతి తెలిపెదను దేశములో శాంతివిప్లవము రేకెత్తించెదను. వారల నోదార్తును. అదిగో పోవుచున్నాను.

[తెర వ్రాలును.]

[] ○ []

## ఆ ర వ దృ శ్య ము

[క్లబ్బులో బల్లపై పేపరు చదరంగము, పేక పడియుండును]

కవి:- [ప్రవేశించి] "కవితాయద్యస్తి రాజ్యేనకిం" కవిత్వమున్నచో రాజ్యముతో పనియేమి అన్నారు పెద్దలు బ్రహ్మతరువాత బ్రహ్మ అంతటివాడు కవి. కవి తలచు కొన్నాడా నవరసాలు ఒలికించగలడు. నా కవిత్వ మును జూచి ప్రజలు ముగ్ధులై పోవుచున్నారు. పత్రి కల వ్రాతలకు లెక్కేలేదు. ఇపుడే సినిమాలకుఁ గూడ కథలు వ్రాయుట మొదలు పెట్టితిని. సరే క్లబ్బుకు మన వాళ్ళింకా రాలేదు. కవిత్వమునకు చదరంగమునకు స్నేహము. చతుర్ముఖ పురాణము మొదలైన వానిలో నేర్పు ఉండకపోతే అష్టావధానాలుచేసి మెప్పించలేము.

[నటకుడు ప్రవేశించును.]

నటకుడు:- ఓహో- కవిశ్రేష్ఠులా! అప్పుడే ముందుగా వచ్చినారే!

కవి:- ఓహో — కవిశ్రేష్ఠులా ! నమస్కారమండి. పద్యాలు వ్రాసివ్రాసి తలవేడెక్కి పోయినది. కొంచెము ఇక్కడికి వచ్చినచో తలవేడి తగ్గునని వచ్చితిని. కాని మొన్న మీరు చూపిన నటనాకౌశల్యము అద్భుతము. ఈ విధముగా ఇదివఱకెన్నడూ ………

నటకుడు:- ఏదోలెండి నా నటనా కౌశల్యము చూపడానికి తగినంతగా ఆ కవి పద్యాలలో సమాసాలు వాడలేదు. లేక పోతేనా! ఈ సినిమాలువచ్చి మా నాట్యరంగమును పాడుచేస్తున్నాయి. నటించేవాళ్ళు పాటలు పాడలేరు. పాడేవారు నటించలేరు.

కవి:- అవును నటకులు తమ లోపములను కవులమీద రుద్దుదురు నటకులు కొందఱకు ఆ పద్యాల అర్థము సరిగ తెలియనే తెలియదు. అర్థము సరిగా తెలియక పదాలను ఇటునటు ఊర్చి కవియాశయాలను పాడుచేస్తారు. పోనీ సినిమా నటకులమీద విఱుచుకు పడకపోతే, మీరు కూడ సినిమాల కెక్కరాదూ!

నట:- సరేలెండి, కవులు నటకుల మీంద నటకులు కవులమీంద నేరాలు వేయడం మామూలే గదా. ఈ సినిమాలకు వెళ్లి మా నాట్యకళను అవమానింప దలచుకోలేదు. మన డాక్టరుగారింకా రాలేదేమో,

డాక్టరు:- (ప్రవేశించి) ఓహో కవిశ్రేష్ఠులు నటశిఖామణులు ముందుగానే వచ్చేరే.

కవి:- మీకు అయితే అనుపత్రికలో పనులు తెములవు. మాకే మున్నది పని.

డాక్టరు:- పరేశాని మన ప్లీడరుగారింకా రాలేదే.

ప్లీడరు:- (ప్రవేశించి) కవులు, నటులు, డాక్టరులు అందరు కవిత్వాలతో నటనలతో ఇంజక్షనులతో ప్రజాసేవచేస్తూ ఉంటే, మేము కేసులతో ప్రజాసేవ చేస్తున్నాము. తీర్థ ముగిసేవరకే ఆలస్యం అయినది. ఏమిటి విశేషాలు.

డాక్టరు:- ఏ మున్నాయి విశేషాలు, లోకంలో అన్నీ గొడవలే. కాస్త ఈ క్లబ్బుకు వస్తే కొంత శాంతిచిక్కుతుంది.

[అందరు కూర్చుండి పేక కలుపుచుందురు]

ప్లీడరు:- దేశసేవట. రాజ్యాలు పరకాలంట, పిల్లి పైనం ఎంత వ్యర్థం చేస్తున్నారు.

కవి:- అవును, పిల్లకు కళ అంటే తెలిసినట్లుగదా! నాట్యకుశలము మృదుమధుర భావాలు ...... ....

నటు:- వాళ్ళ మొహం, వాళ్ళకు కళాశీలత కూడానా! కళ కళ కోసం అన్నారు భావుకులు.

(భారతమాత ప్రవేశించును.

భారత:- దేశములో బీదలు ఇండ్లులేక బట్టలులేక నానా బాధలు పడుచుండగా ప్రభుత్వము "ప్రజలేవాళ్ళని బాగుపరచవలె" ననును. ప్రజలు "ప్రభుత్వమే బాగుచేయవలె"

నందురు. అటు ప్రభుత్వము నిర్లక్ష్యము చేయుచున్నది. ఇటు విద్యావంతులు బీదల సంగతి పట్టించుకొనుటలేదు. ప్రజలు క్లబ్బులలో పేకాటలతో కాలక్షేపము చేయుచున్నారు.

కవి:- ఎవరమ్మా! నీవు, ఏమిటి నీలోనీవే మాటాడు కొనుచున్నావు

భారత:- (వినిపించుకొనకుండ) నా బిడ్డలు ఝాన్సీలక్ష్మి, గాంధి మొదలైనవాళ్ళు చేసిన త్యాగములు ఉపయోగము లేకుండగ బోవుచున్నవి. ఇప్పటికైనా ప్రభుత్వము బీదలకు పనికివచ్చు పనులు చేయుటలేదు. గుమస్తా విద్యలుకాలేదు. కవులు, నటకులు బీదల స్థితిగతులు ప్రతిబింబించునట్లు వారిజాలిచూపులను వర్ణించి, నటించి బీదలసేవ చేయక అతిశయోక్తులతో కాలక్షేపము చేయుచున్నారు. డాక్టరులు, ప్లీడర్లు, ధనికులు విద్యావంతులు ఉద్యోగస్థులు ఎవరో కొందఱుతప్ప అందఱు అంతే. అందఱు వాళ్ళ భోగములలో ధనార్జనలలో మునిగి యున్నారు. అక్కటా! ఆ బీదప్రజలను బాగుచేయువారు ఎవరును లేరా?

(కవి, నటకుడు. ప్లీడరు అందరూ కలసి "ఎవరీపిచ్చిది హ హ హా" అని నవ్వుదురు.)

భారత:- అవును, నేను పిచ్చిదాననే. నిజముగా పిచ్చిదాననే నా బిడ్డలు పడరానిపాట్లు పడుచుండ నాకు పిచ్చిఎక్కక ఏమగును. దేశములో బీదలు పడరానిపాట్లు పడుచూ ఉండగ మీరందఱు వినోదాలతో ............

24



కవి
నట — మేము ప్రదర్శించిన కావ్యములు, నాటకములు దేశమును రసమయము కళామయము చేయుచున్నవి. మా రసము మా కళలు ........

భారత:- మురికి గుడ్డలతో, అర్ధాకలితో, ఊసరబొట్టలతో నల్లాడు వారలకి రసము, కవిత్వములు, కళలు ఎందుకు. ఈ కవులు, ఈ నటకులు వీరు వారు అననేల అందఱకు దేశముపైపు, బీదలపైపు దృష్టియేలేదు. మీ దృష్టిని మరల్చండి. మీ రచనలద్వారా దేశములో ఔన్నత్యము గలిగించండి. మీరు రోగములు రాకుండాచేయు సరియైన డాక్టర్లుగాను, ఐకమత్యము ప్రేమ వృద్ధిపరచే ప్లీడర్లుగాను బీదలకష్టాలనుతీర్చే ఉద్యోగులగాను ఉండి సరియైనవిద్య ఆరోగ్యము న్యాయమును పెంపొందించండి.

(క్లబ్బులోని వారందఱు నవ్వుదురు. "ఈ పిచ్చిదానితో పనిఏమి" అని వెడలిపోవుదురు.)

భారత:- ఔరా! దేశముస్థితి యొల్లమారిపోయినది. చదువులు వ్యాపారములైనవి. త్యాగమడుగంటినది. ధనికుల ఆశలు పెరిగిపోయినవి. దరిద్రులను జూచువారేలేరు. వీళ్ళ గతి యింతేనా. ఎవరును జూచువారు లేరా . . .......

( తెరలో )

"లేకేమి నీకొడుకు, మహాత్ముని ప్రియశిష్యుండుశ్రీవినోబా భావే దేశములో సంచారము చేయుచున్నాడు. గాలినీళ్ల

వలె భూములను ప్రజలవే అని బోధించుచు వారికి భూములిప్పించుచు శాంతి విప్లవము రేకెత్తించు చున్నాఁడు."

భారత:- సెబాషు! వినోబా! బిడ్డా! నీవు ధన్యుఁడవు. నీ నిస్వార్థపరత్వమునకు అంతులేకున్నది. నీవు నీ గురువునకు తగిన శిష్యుండవని అనిపించుకొన్నావు. ఓ యుద్యోగులారా! ధనికులారా! భూస్వాములారా! ఇప్పటికైనా బీదలను జూడుఁడు. వారు మీ సోదరులు. శాంతితో ప్రేమతో బీదలసమస్యలు పరిష్కరింపుఁడు. నీరు, గాలివలె భూములు సంపదలు వారివే. తెలివియున్నందుకు ధనికులు అందఱకు సేవ చేయవలయునే గాని దేవుఁడిచ్చిన వానిని దాచుకో రాదు! మీరు ఇంతకాలము అనుభవించినది చాలును. సోదరులారా! బీదలారా! మీ భూములను మీ సంపదలను ధనికులు ఎంతవఱకు అనుభవింతురు. ఇదివరలో పరాయి శాసనాలక్రింద నలిగిపోయాము. ఇప్పుడు మనము సొంతముగా వేసికొన్న శాసనాల ఉచ్చులు బిగించుకొని వానిక్రింద చస్తున్నాము. అవసరమైతే వానిని గూడ త్రెంచిపారవేయాలి. ఇదిగో ఇప్పుడే దేశములో శాంతి విప్లవము రేకెత్తింతును. బీదలు కన్నీరు కార్చుచుండఁ జూడలేను. ఓ బిడ్డా! వినోబా! నీ కర్తవ్యము చేయుము. నేనును వచ్చుచున్నాను. ధనికుల యత్యాశను సహింపజాలను. భూస్వాములకు భూములేగాని ఉద్యోగా లుండరాదు ఉద్యోగులకు భూములు ఉండకూడదు. ఒకటి ఉంటే రెండో లాభం పొందరాదు. ఇతరశక్తులున్నవాళ్లు వాటిని సేవకై

ఉపయోగించాలి. అన్నీ ఒకళ్ల కే ఉంటే మిగతావాళ్లు చావవలసిందేనా. ఈ ఉద్యోగుల నిర్లక్ష్యమును నిరంకుశత్వమును కనులార చూడజాలను. బిడ్డలారా! ఊరడిల్లుడు — ఊరడిల్లుడు. ఇదే చెప్పుచున్నాను. శాంతివిప్లవము కొత్రించినగాని సమస్యలు పరిష్కారము గావు. (అని వేగముగా నిష్క్రమించును.)

(తెర వ్రాలును.)

[ సమాప్తము ]

# శాసనం లేని రాజ్యం

(నాటిక)

## ఇందువచ్చు పాత్రలు

| | | |
|---|---|---|
| 1 | రైతురాజా | కథానాయకుడు |
| 2 | లక్ష్మి | |
| 3 | శాంత | |
| 4 | సుగుణ | జార స్త్రీలు |
| 5 | సరోజిని | |
| 6 | కమల | |
| 7 | మంత్రి | |
| 8 | రాజభటుడు. | దొంగలు |
| 9 | రంగారావు | |
| 10 | వెంకట్రావు | |
| 11 | గోపాలరావు | |
| 12 | సుబ్బారావు | కాపులు |
| 13 | రామారావు | |
| 14 | పుల్లయ్య | |
| 15 | వెంకయ్య | |
| 16 | రామయ్య | |
| 17 | భీముడు | |
| 18 | రాముడు | ఒడిపిల్లలు |
| 19 | శ్యాముడు | |

ఇతరులు

కక్షిదారు, ప్లీడరు, ఇనస్పెక్టరు, విమర్శకుడు, శత్రుదేశ
రాజు, మంత్రి, గూఢచారి, ద్వారపాలకుడు, విదేశీయుస
కమాండరు, సైనికులు మొదలగువారు.

# శాసనం లేని రాజ్యం

## (నాటిక)

### మొదటి రంగము

నాంది

కం॥ కోరము రాజ్యము స్వర్గము
కోరము, మోక్షంబు గూడ గోరము దేవా!
బాధల దుఃఖిత జీవుల
గూరిమి గాపాడ మదిని గోరుచు మెపుడున్.

నాందికి చివర

(లక్ష్మి, శాంత, సుగుణలు బిందెలతో ప్రవేశింతురు. వారి వయస్సు దాదాపు 15-16 సం॥లు ఉండును.)

శాంత:- ఏమే లక్ష్మీ! కనిపించడం మానేశావు?

లక్ష్మి:- కనిపించడమేం! నేను నీళ్ళకు వచ్చినప్పుడు నువ్వు రావడం లేదు. నువ్వు వచ్చినప్పుడు నేను రావడం కుదరడం లేదు. అందుచేత మనం కలుసుకోలేక పోతున్నాం.

సుగుణ:- శాంతా!- ఈ లక్ష్మి ధనికుల ఇంటి అమ్మాయి. వాళ్ళకి కావలసినంత మంది నౌకర్లు చాకర్లు ఉన్నారు. అదేమైనా నీళ్ళు తెచ్చుకోవాలా ఏమిటి?

లక్ష్మి:- సుగుణా ! నీ బుద్ధి పోనిచ్చుకున్నావుకాదే. నువ్వు పేరుకి సుగుణవు కాని నీగుణాలు ఎప్పుడూ విగుణంగానే ఉంటాయి.

శాంత:- సరే, దానికేంగాని మనమంతా కలిసి చిన్నతనంలో బడికి వెళ్ళేరోజులు ఎంత బాగా ఉండేవి! అప్పుడు మనం మనం ఎంత స్వేచ్ఛగా ఆటలాడుకుంటూ నిర్మలంగా తిరిగేవాళ్ళం ! ఇప్పుడు పెద్దవాళ్ళు మైనకొద్దీ ఏది చేసినా అది తప్పు ఇదితప్పు అని మనవాళ్లు అంటూనే ఉంటారు. నలుగురమూ కలిసి ఆడుకోవడం కూడా వాళ్ళ దృష్టిలో తప్పే.

లక్ష్మి:- అవునే శాంతా! ఆరోజులు ఎంత బాగుండేవి! ఎంత చక్కగా ఆడుకుంటూ ఉండేవాళ్ళం! ఆ రోజులు మరచి పోగలమా!

సుగుణ:- అవును, ఎల్లా మరవగలం! కాని మన పెద్దవాళ్లు ఇచ్చిన ట్రయినింగులనుబట్టి మనబుద్ధులు క్రమంగా మారుచూ ఉన్నాయి. అబద్ధం ఆడకూడదని, మనకు చెప్తూనే డబ్బుసంగతి వచ్చేసరికి వారు అబద్ధాలు చెప్పడం ప్రారంభిస్తారు. అందరూ ప్రేమతో కలిమెలిసి ఉండాలని, బీదలమీద జాలికలిగి ఉండాలనీ అంటూనే అందుకు విరుద్ధంగా ఆచరణచేస్తూ ఉంటారు. మనం ఎవరిమీదనైనా దయగలిగి ఏదైనా కొంచెం సాయం చేస్తే, "ఇలాగైతే సంసారం బాగా నడచినట్లే" అని

నీతులు చెప్తూ ఉంటారు. చెప్పేది ఒకటి, చేసేది ఒకటీ అన్నట్లు మన పెద్దలు అలా జీవించుతూ మనల్ని కూడా ఆ మార్గముకే పట్టి ఈడుస్తూ ఉండడంచేత మనంకూడా అదేవిధంగా తయారవుతున్నాం

శాంత:- అవునే సుగుణా! నీ మాటలు అక్షరాలా నిజం. స్వానుభవంలోకి వస్తేనేగాని ఏ విషయమైనా అర్థంకాదు. అందుచేతనే సత్యహరిశ్చంద్రుని లాంటి సత్యవంతులూ, బలిచక్రవర్తి, శిబిచక్రవర్తి, రంతిదేవుడు లాంటి దాతలు కొద్దిమందే ఉన్నారు. చిన్నతనంలో మనకు కల్లాకపటం తెలియదు గనుక అప్పుడు మనకి అబద్ధం చెప్పాలనిగాని మన దగ్గర ఏదైనా ఉంటే దాన్ని దాచుకోవాలని గాని తోచేదిగాదు,

లక్ష్మి:- అవును మరి! అప్పుడు మనకి మన అవసరాల సంగతి తెలియనే తెలియదు. అందువల్లనే "డబ్బు లేకపోతే కావలసిన వస్తువులు ఎలాగ వస్తాయి? మేడలు మిద్దెలు కట్టుకోవటం ఎలాగ? అందుకనే ఏదో విధంగా డబ్బు సంపాదించుకోవటం, దాన్ని జాగ్రత్త పెట్టుకోవటం అవసరం." అని మన పెద్దలు బోధించుతూ ఉంటారు

సుగుణ:- అయితే ఈ డబ్బు మహాపాపిష్ఠిదనీ, సూదిబెజ్జంలో నుంచి ఒంటె అయినా దూరగలదుగాని ధనలోభం కలవాడు మాత్రం స్వర్గరాజ్యంలోకి ప్రవేశించలేడనీ, మన ఉపాధ్యాయులవారు పాఠంలో చెప్పేవారు జ్ఞాపకం లేదూ?

లక్ష్మి:- అదినిజమే అమ్మా! అయితే ధనం లేకపోతే ఒక్కపని కూడా జరగదుకదా! అటువంటప్పుడు ధనసంపాదించక పోతే ఎలాగ?

శాంత:- ధనం అనలే అక్కర్లేదని ఎవరూ చెప్పరు. కాని మన అవసరాల్ని తగ్గించుకుని, వీలైనంత తక్కువ ధనాన్ని న్యాయమార్గంలో సంపాదించుకుంటూ సంతృప్తితో జీవించటం నేర్చుకోవాలి. లేకపోతే పాపకూపంలో పడతాం.

సుగుణ:- నిజమే అందుచేతనే ఎంత ఎక్కువగా ధనం ఉంటే అంత ఎక్కువ పాపం మూట కట్టుకున్నట్లు అవుతుందని మహాత్ములు అంటారు.

శాంత:- కేవలం మాటలతో అనటమే గాని మనవారెవరు ధనం సంపాదించటం మానటంలేదు. మనంకూడా ఆ ధనం విషయం అర్థం తెలియకపోయినా, అప్పుడే దానిమాయలో పడిపోతున్నాం.

సుగుణ:- అయితే మన ఉపాధ్యాయులు చెప్పిన నీతిపాఠాలన్నీ గంగపాలు కావలసిందేనా?

లక్ష్మి:- "ధనమూలమిదంజగత్" అన్నారుగదా! ధనం లేకపోతే దానధర్మాలు చెయ్యటం మాత్రం ఎల్లాగ? ధనం లేనివారు ధనవంతుల్ని నిందించటంకోసం అనేకమాటలు మాట్లాడుతూ ఉండటం సహజం. ఇంతకీ నా ఒంటిమీద ఉన్న వస్తువుల్ని చూసేగా మీరీ విధంగా ధనాన్ని గురించి చర్చ ప్రారంభించారు.

సుగుణ:- నీ కంతభయం ఎందుకే లక్ష్మి ? ఏదో లోకవ్యవహారాల్ని గురించి మాట్లాడుతూ సందర్భాన్ని బట్టి ఇందులోకి దిగాము. ఇదివరకు నీ దగ్గర ఏదైనా వుండే మా కందరిద్దకి పెడితేనేగాని తినేదానివి కావు ఇప్పుడు కొంచెం పెద్దదానవు అవుతున్నావో లేదో కాని "ధనం, ధనం" అంటూ ఆ ధనాన్ని పూజిస్తూ మమ్మల్ని కూడా మరచి పోతున్నావు.

శాంత:- ధనమహిమ అంటేనే అది! ధనం ఎదురుగుండా వచ్చేసరికి అందరూ దాని వలలో పడేవాళ్లే. సరే దానికేంగాని మనదేశపు రాజుగారు చచ్చిపోయారట కదూ! మీ రెవరైనా విన్నారా?

లక్ష్మి :- ఆ : వినకేం! రాజుకి కొడుకులుకూతుళ్ళు ఎవరూ లేరుట కదూ?

సుగుణ : కొడుకులు లేకపోతే మరి మన దేశానికి రాజు ఎవరవుతారు?

శాంత :- రాజుగారు చచ్చిపోయిన వెంటనే మంత్రులందరూ ఆలోచించి పట్టపుఏనుగుకి ఒక పూలదండ ఇచ్చి పంపారట

లక్ష్మి :- అయితే ఆఏనుగు ఎవరిమెడలో దండవేస్తే అతడు రాజు అవుతాడన్నమాట! అది సరేగానీ, ఆఏనుగు గనుక ఎవరైనా మూర్ఖుడి మెళ్ళో ఆ దండవేస్తే మన ఖర్మమూ అని ఆమూర్ఖుడే మనకి రాజు కావలసిందేనా!

శాంత :- ఏమోగాని, ఏనుగు వెదుకుతూ వెదుకుతూ ఒకచోట పొలం దున్నుకొంటున్న రైతు ఒకడు కనిపిస్తే అతనిమెడలో ఆ దండ వేసిందట!

6



సుగుణ : ఓహో ! ఏనుగు చాలా మంచిపనే చేసింది భూమి దున్ని పంట పండించే రైతే కదా భూమికి రాజు!

లక్ష్మి ; ఆ చెప్పటానికి బాగానే కనబడుతుంది. ఆ మూర్ఖ రైతు ఈ క్షణం నుంచి మన అందరి నెత్తిమీద ఎక్కి కూర్చుంటాడు. అతనికి ఇష్టం వచ్చినట్లు మన చదువుకున్న వాళ్లందరూ చెయ్యవలసిందేనా ?

శాంత :- ఏమో ! భగవంతుడి ఉద్దేశమేమిటో ఎవరికి తెలుసు! పొలము దున్నే కొనే రైతు అయినంత మాత్రాన అతడు మూర్ఖుడని మనమెట్లా అనుకోగలం ? అతని పరిపాలనే అందరి పరిపాలన కంటె బాగా ఉంటుందేమో ఎవరు చెప్పగలరు ?

సుగుణ :- ఈ రైతు రాజయితే పేదలకీ, కష్టజీవులకీ ఎక్కువ సదుపాయాలు జరుగుతాయేమోనని ధనికులకి భయం వెయ్యటం సహజమే.

లక్ష్మి :- అవును, "తోగితోగి రాసుకుంటే ఊడిదరాలింది." అన్నట్టు ఆ రైతు రాజుకి మీకూ సరిపోతుందిలెండి!

శాంత:- ఇప్పటినుంచీ మనకి దెబ్బగొడవ ఎందుకే లక్ష్మి! సంసార బెడద ఇంకా మన నెత్తిమీద పడలేదుగా! ఇవన్నీ మన పెద్ద వాళ్ళు చూసుకుంటారులే।

సుగుణ :- లక్ష్మికి వాళ్ళ నాన్న డబ్బంతా ఎవరైనా లాక్కుంటారేమోనని భూములన్నీ పోతాయేమోనని భయం వేస్తోందేమో శాంతా.

కాంత :- సరే పోనీవే. అవన్నీ ఇంకెందుకులే; ఈ గొడవల్లో పడి మనం నీళ్ళ సంగతి మరచిపోయాం.

లక్ష్మి :- అవునే! ఎంత ఆలస్యమైపోయిందో! ఇంక ఇళ్ళకి వెడదాం నడవండి.

సుగుణ :- సరే, నడవండి; వెడదాం.

(అందరు నిష్క్రమిస్తారు.)

—....—

## రెండవ రంగము

[రైతురాజుగారి గది. కుర్చీలు. బల్లలు మొదలైన సామానులు అందంగా అమర్చబడి ఉంటాయి. రైతురాజు ప్రవేశిస్తాడు.]

రైతురాజు: ఏమిటో! రాజరికం సుఖాన్ని కలిగిస్తుందని అందరూ అంటూ ఉంటారు. ఎల్లప్పుడూ ఈ మేడల్లో మిద్దెల్లో పడి ఉండి తిన్న అన్నం ఎట్లా అరుగుతుంది? రెండవపూటకి ఆకలి ఎట్లా అవుతుంది? ఆకలి ఉంటేగాని తిన్న వస్తువులు రుచిగా ఉండవు. కాలూ చెయ్యీ కదిపి కష్టించి శ్రమచేస్తేగాని అన్నం రుచి తెలియనే తెలియదు. (తన దుస్తులపైపు చిరాకుగా చూచుకుంటూ) ఈ చొక్కా, ఈ కోటు, ఈ తలపాగా, ఈ దుస్తులన్నీ ధరిస్తేనేగాని రాజు వేషం కాదంటారు ప్రజలు. శరీరానికి స్వేచ్ఛగా గాలి వెలుతురూ సోకకుండా ఈ బిగువైన దుస్తుల ఖైదులోపడి

ఉంటే ఏం సుఖంగా ఉంటుంది! అబ్బ: ఈ దుస్తుల జైలులో నేను ఉండలేను. నా పాతవేషమే నాకు బాగుంది. (అని కోటు తలపాగా తీసివేస్తాడు.)
అమ్మయ్య! ఎంత హాయిగా ఉంది! శరీరానికి గాలి తగలకుండా ఈ కోటు, ఈ తలపాగా ధరిస్తేనేగాని రాజఠీవి ఉండదనుకోవడం ఎంత అజ్ఞానం! నన్ను చూచి ప్రజలు నవ్వితే నవ్వనీ! ఎవ్వరో నవ్వుతారని ఈ పనికి మాలిన వేషం వేసుకొని నే నెందుకు బాధపడాలి! పోనీ ఈ వేషం వల్ల ప్రజలకి ఏదైనా ఉపకారంగాని, ధర్మంగాని, సుఖంగాని ఉందంటే కష్టానికి ఓర్చుకొనైనా వేయవచ్చు. లేనప్పుడు వృథాప్రయాస ఎందుకు? (అంటూ అటూ ఇటూ తిరుగుతూ ఉంటాడు.)

(చేతిలో ఏవో కాగితాలు పట్టుకొని మంత్రి ప్రవేశిస్తాడు

మంత్రి :- మహారాజుగారికి జయమగుగాక !

రాజు :- మంత్రిగారూ! ఇటు దయచేయండి! ఆ చేతిలో కాగితాలేమిటి?

మంత్రి :- అయ్యా! తమరు రాజపదవిని కొత్తగా స్వీకరించినప్పటినుండి ప్రజలు అనేక అర్జీలు పంపుకుంటున్నారు.

రాజు :- ఏమిటి ఆ అర్జీలు ,

మంత్రి :- ఏమున్నది: పన్నులు ఇచ్చుకోలేమని కొన్ని, మేము బీదలము గనుక మాకు ఉద్యోగము ఇప్పించవలసినదని.

వలసినదని కొన్ని, ఇట్లే రకరకాల అర్జీలు ఉన్నాయి. ఇవన్నీ ఎప్పుడూ మామూలుగా ఉండేవే!

రాజు:- రాజరికం వచ్చిందిగదా ఎంతో సుఖంగా ఉండవచ్చు ననుకున్నాను. కాని పగటివేషగానివలె ఈ వేషంవెయ్యడం ప్రజలనుండి డబ్బు వసూలుచెయ్యడం, "మేము ఇవ్వలేక పోతున్నాము మొర్రో" అని వాళ్ళు గోలపెట్టడం, ఆ డబ్బంతా వసూలుచేసి ఈ ఉద్యోగస్తులందరికీ జీతాలు ఇవ్వడం. ఇదంతా ఎందుకండీ! "అడుసు త్రొక్కనేల. కాలు కడుగనేల" అని సామెత చెప్పినట్లు ఈ అనవసరపు శ్రమ మన కెందుకూ!

మంత్రి:- మహారాజా! ఇది మనరాజధర్మం! మీరు పరిపాలించువారు, ప్రజలు పరిపాలింపబడువారు. పన్నులు పుచ్చుకోకపోతే రాజ్యవ్యవస్థ చెడిపోతుంది. పన్నులు పుచ్చుకోవడమూ అవసరమే, ఉద్యోగస్థులకి జీతాలు ఇవ్వడమూ అవసరమే. మీకింకా రాజ్యపరిపాలనచేసే అనుభవం లేదు గనుక ఈ విధంగా మాట్లాడుతున్నారు.

రాజు:- ఏమో అది నాకేం తెలియదు. పోనీ తరువాత ఆలోచిద్దాం! ఇంక మిగిలిన కాగితాలేమిటి?

మంత్రి:- ఉద్యోగస్థుల జీతాలబిల్లులు. సైనికులకి, పోలీసులకి ఇతర ఉద్యోగస్థు లందరికీ జీతాలు ఇవ్వాలి. వీటి మీద మీ సంతకాలు చేస్తేగాని కోశాధికారి డబ్బుయివ్వడుగదా!

రాజు:- సరే! బాగానే ఉందిగాని, ఈ జీతాలకోసం మొత్తం ఎంత డబ్బు ఖర్చవుతుంది?

మంత్రి:- సాలుకి యిరవై కోట్ల రూపాయలు.

రాజు:- అబ్బో! ఎంతడబ్బు! అయితే ఈ సైనికులు, పోలీసులు నిత్యమూ చేసేపని ఏమిటి?

మంత్రి:- వీళ్ళందరూ మన రాజ్యానికి రక్షకులు. దేశంలో అల్లకల్లోలాలు వచ్చినా, శత్రురాజులు ఆక్రమణ చేసినా వాళ్ళనెదుర్కొని దేశంలో శాంతిని నెలకొల్పడమే వీరు చేసేపని. ఎప్పుడు ఏ ప్రమాదం వస్తుందో అని నిత్యమూ వీళ్లు సిద్ధంగా ఉంటారు.

రాజు:- అయితే ఎప్పుడో అల్లకల్లోలాలు వచ్చేవరకూ, శత్రు రాజులు ఆక్రమణ చేసేవరకూ ఈ సైన్యాన్ని, పోలీసుల్ని ఊరికే కూర్చోపెట్టి మేపవలసిందేనా!

మంత్రి:- చిత్తం, మహారాజా!

రాజు:- అయితే వీళ్ళను పోషించటం అనవసరం. అంతగా అల్లకల్లోలాలు వస్తే, శత్రువులు ఆక్రమణచేస్తే అప్పుడు చూసుకోవచ్చునులే! వారినందరిని ఈ నెలనుండి ఇంటికి పంపించి ఖాళీగా ఉన్న భూములు దున్నుకొని, పంట పండించుకొని, సుఖంగా జీవించమని చెప్పండి. అప్పుడు వాళ్ళకి చేతినిండా పని ఉంటుంది. మనకి ఖర్చు లేకుండా పోతుంది.

మంత్రి:- రాజా! ఈ విధంగా చేస్తే ముందు ముందు మనం చాలా కష్టాల్ని ఎదుర్కోవలసి వస్తుంది. రక్షకభటులే లేకపోతే ఇంక రాజ్యమేమిటి! రాజకీయవేత్తలు [illegible]?

రాజు:- నవ్వుతే నవ్వనియ్యండి ! మనకేం ?

మంత్రి:- రాజా....

రాజు:- మంత్రిగారూ ! ఇంక అనవసరమైన మాటలు చెప్పకండి. నేను చెప్పిన ప్రకారం రక్షక భటులకి సెలవు ఇచ్చి పంపి వేయండి.

మంత్రి:- చిత్తము, రాజా !
[" ఈ రాజెక్కడ దొరికాడురా" అని గొణుగుకుంటూ.

విసుగుతో వెళ్ళిపోతాడు.]

రాజు:- (అటునటు తిరుగుచు) ఇదేమి రాజ్యమో వాళ్ళనివాళ్ళని ఏడిపించి తమాషా చూస్తుంటారా ! ఈ సోమరిపోతులైన రక్షకభటులను అనవసరముగా మేపుటయునా !

(మంత్రి మరల ప్రవేశించును.)

మంత్రి:- మహారాజా ! తమరు మరల ఆలోచింపుడు. ఎప్పటి నుండియో వచ్చు ఈ రాజ్యరక్షకభటులను తీసివేసి దేశంలో అశాంతిని వ్యాపింపచేయకుడు. చేతులారా రాజ్యమును శత్రువులచేతికి అప్పగించకుడు. రక్షకభటులు లేని ....

రాజు:- రక్షకభటులు లేనిచో మనకు పోవునది ఏమియులేదు. బాగుగానే ఆలోచించితిని. హాయిగా రక్షకభటులు వ్యవసాయము చేసుకొని పంటలు పండించుకొని తమభార్యా బిడ్డలతో సుఖముగా నుందురు. ఈ రక్షకభటులంతే

చేయునది ఏమి, యుద్ధమని పేరుపెట్టి తాముదావధం, ఇతరులను చంపుటయే కదా !

మంత్రి:- మహారాజా..........

రాజు:- మంత్రిగారు మీరు పెద్దలు ఈ విషయములో తిరుగు లేదు. నా మాటకు తిరుగు చెప్పకుడు. దయయుంచి ఆ రక్షకభటులను సుఖముగా వ్యవసాయము చేసికొని జీవించ మనుడు. మనకు పన్నులబాధ, జీతములబాధ తప్పుతుంది.

మంత్రి:- (విసుగుతో) సరే తమచిత్తం (అని పలుకుచు వెళ్లును.)

(భటుడు ప్రవేశించును.)

రాజభటుడు (ప్రవేశించి) మహారాజా! కొందరు కాపులు ఒక దొంగను పట్టుకొని తమ దర్శనము కొఱకు వేచియున్నారు.

రాజు:- సరే! వారిని ప్రవేశపెట్టు.

( ఒక దొంగను తీసుకొని నలుగురు కాపులు ప్రవేశించుదురు.

కాపులు:- మహారాజా! నమస్కారాలు! ఈ దొంగ మా యింటికి కన్నమువేసి ధనము దొంగిలించుచూ ఉండగా పట్టుకున్నాం. అతనికి శిక్ష వేయాలి.

రాజు:- ఈ దొంగ ఎంత ధనము దొంగిలించాడు ?

ఒకపౌరుడు:- నా పెట్టెలో ఉన్న యాభై రూపాయలు కాజేశాడండి.

(రాజు:- (దొంగవైపునకు తిరిగి) ఏమయ్యా ! వీరు చెప్పిన మాటలు నిజమేనా? నువ్వు ఎందుకు దొంగతనం చేయటానికి సిద్ధపడ్డావు?

దొంగ:- అయ్యా! నాకు నలుగురు బిడ్డలు. చాల రోజులనుండి నేను జబ్బుపడి ఏపనీ చెయ్యలేక పోతున్నాను. పనిచేసి సంపాదించుకున్న కాస్త ధనమూ ఈ జబ్బులో ఖర్చయిపోయింది. ఇంక నేనేమి చెయ్యగలను? నా పిల్లలు ఆకలితో అల్లాడుతూ ఉంటే చూడలేక దొంగతనానికి సిద్ధపడవలసి వచ్చింది.

రాజు:- (పౌరులవైపు చూచి) అవును. పాపము! ఇతడు ఏమి చెయ్యగలడు? దగ్గర డబ్బులేదు. ఒంట్లో ఆరోగ్యంలేదు, ఇంట్లో పిల్లలు ఎక్కువ. ఆ పిల్లలకి ఆకలి ఎక్కువ. పోనీ ఎవరైనా ధనికులు అతని స్థితి చూసి సాయపడ్డారా? లేదు. అటువంటప్పుడు ఇంక ఆతడు దొంగతనం చేయక ఏం చేస్తాడు ?

ఒక పౌరుడు:- అతడు మాధనం దొంగిలించటం తప్పుకాదా?

రాజు:- అతడు దొంగతనం చేయటం తప్పేగాని అటువంటి దుఃఖంలో పడి ఆకలిబాధతో ఉన్నవానిని పోషించకపోవటం అంతకంటే తప్పుకదా ! అందువల్ల ఈ దొంగను శిక్షించకుండా వదలిపెట్టడమే నా కర్తవ్యము. కాబట్టి నేను వీనిని వదలివైచుచున్నాను. మీరు అతనిని వదలిపెట్టి వెళ్ళిపోండి.

(పౌరులు ఆశ్చర్యంతో . కోపంతో చిరాకుగా రాజువైపు చూస్తూ దొంగని వదలిపెట్టి వెళ్ళిపోతారు. దొంగ సంతోషంతో రాజుకి నమస్కారం చేసి ఇంటికి వెళతాడు.)

రాజు:- ప్రపంచంలో మనం ఎన్ని సమస్యల్ని సృష్టించుకున్నాము ! ఈ దొంగలు దొంగతనం చెయ్యటానికి మన లోభమే కారణం. దొంగలను సృష్టించినది మనమే వారిని శిక్షించునది మనమే. అయినా మనం ఆ అమాయకుల్ని శిక్షించడానికి శాసనాలు, కోర్టులు, జైళ్లు సృష్టించుకున్నాము. ఈ శాసనాలు పేదల క్షేమానికి గాక స్వార్థపరుల రక్షణకే తోడ్పడుతూ ఉన్నాయి. కాబట్టి నాగరికత అను పేరుతో ఇటువంటి రాజ్యపరిపాలన చేయుటమే నాకు తలవంపుగా ఉన్నది.

(అంటూ రాజు వెళ్ళిపోతాడు.)

[తెర వాలును]

[] ० []

## మూడవ రంగం

[మూటా-ముల్లె కట్టుకుని నెత్తిమీద పెట్టెతో వెంకట్రావు అనే పౌరుడు కంగారుగా ఎక్కడికో వెడుతూ ఉంటాడు. అతనికిఎదురుగా రంగారావు అనే పౌరుడు ప్రవేశిస్తాడు.]

రంగారావు:- ఒరేయ్ వెంకట్రావూ! ఇంత హడావుడిగా ఎక్కడికి వెడుతున్నావురా ?

వెంకట్రావు:- ఇంకేమున్నదిరా! మనకొంపలు మునిగిపోతు న్నాయి. ఓరినాయనో! దొంగలు! హంతకులు!

రంగారావు:- ఏమిట్రా! అంత భయపడుతున్నావు? పీడకల ఏదైనా వచ్చిందేమిట్రా? పగటివేళ మేలుకొని ఉండ గానే కలలు కంటున్నావేమిటి? ఇక్కడ దొంగలెక్కడ ఉన్నారు!

వెంకట్రావు:- దొంగలు బాబోయ్! దొంగలు! వాళ్ళతో మాట్లాడ కురా బాబూ! తొందర తొందరగా మనము ఈ పాడు రాజ్యం విడిచిపెట్టి పోవాలి.

రంగారావు:- అసలు సంగతి ఏమిటో చెప్పకుండా ఇలా కంగారు పడతావేమిటి? దొంగలువస్తే నేనున్నానుగా? నీకేమీ భయం లేదులే!

వెంకట్రావు:- భయం లేకపోవడమేమిట్రా? కంచే చేను మేసే స్తోంది నువ్వు-నేను రక్షించగలిగేది ఏమిట్రా? ఈ పాడు రాజు వచ్చినప్పటి నుంచీ అంతా దొంగలే; ఇప్పుడు నాతో మాట్లాడటానికైనా తీరికలేదు. నేను తొందరగా పోకుండా నువ్వెక్కడ దాపరించావురా! (అంటూ త్వరగా వెళ్ళ బోతాడు.)

రంగారావు:- (వెంకట్రావుని గట్టిగా పట్టుకొని) ఏమిట్రా ఈ భయం? జరిగిన సంగతేమిటో చెప్పు! నీకేమీ భయం లేదు. ఈ దేశంలో రాజులేడా, అతడు దొంగల్ని పట్టు కోవడంలేదా ఏమిటి? లేక పట్టుకోలేని చేతకానివాడా

వెంకట్రావు:- రాజుకి చేతకాకపోతే మేమైనా ఆ దొంగల్ని పట్టుకొని శిక్షించగలం. అసలు రాజే దొంగతనాల్ని ప్రోత్సహింపుతూవుంటే ఇంకచెయ్యగలిగింది ఏముంటుంది?

రంగారావు:- రాజు ఎక్కడైనా దొంగల్ని పట్టుకొని శిక్షింపుతాడుగాని దొంగతనాల్ని ఎందుకు ప్రోత్సహింపుతాడు? ఇదెక్కడి వింత?

వెంకట్రావు:- అదేగదరా మాకర్మ! ఈ క్రొత్తరాజు మా కెక్కడ నుంచి దాపరించాడో తెలియటం లేదు బాబు!

రంగారావు:- నీ కంగారుతో నన్ను చంపుతున్నావు గాని అసలు సంగతి ఏమిటో వివరంగా చెప్పటంలేదు.

వెంకట్రావు:- ఏముందిరా! మొన్న మా పొరుగింటిలో దొంగ వాడు ప్రవేశించి దొంగతనం చేశాడు. వాణ్ణి రాజుదగ్గరకి పట్టుకొనిపోతే "వాడు తిండిలేక బాధపడుతున్నాడు అందువల్ల దొంగతనం చెయ్యక ఏమిచేస్తాడు అని; వాడికి తిండి పెట్టవలసిన బాధ్యత అందరిమీద ఉంది" అనిచెప్పి ఆ రాజు దొంగని విడిచి పెట్టించాడు. ఇంక ఎవరైనా వచ్చి మన ఇళ్ళు దోచుకొనిపోతే మనకి రక్షణఎక్కడిది? ఈరాజ్యంలో దొంగలకు శిక్షలు లేవుగా!

రంగారావు:- ఓహో అదా సంగతి అయితే నేను కూడా ఈదేశం విడిచిపెట్టి పోవలసిందే నన్నమాట?

17



వెంకట్రావు:- ఇంత మెల్లగా అంటున్నావా! త్వరగా పరుగెత్తు. లేకపోతే నీ ధనానికి, నీ ఆస్తికి నీళ్లు వదులుకోవలసిందే!

రంగారావు:- అయితే ఇక్కడి ఇల్లువాకిలి అన్నీ వదలిపెట్టి ఎక్కడికి పోదామంటావు ! అన్నిటికి నీళ్ళు వదులుకొని పోవల్సిందేనా ?

(మూడవ కొడుకు గోపాలరావు ప్రవేశిస్తాడు.)

గోపాలరావు:- ఒరేయ్ వెంకట్రావూ! ఏమిట్రా ఈ గొడవ ?

వెంకట్రావు, రంగారావు:- ఏం చెప్పేదిరా గోపాలరావూ! దేశమంతా దొంగలమయం అయిపోయింది. ఈ దేశం విడిచి ఎక్కడికైనా పోదామను కుంటున్నాం.

గోపాలరావు:- (ఆలోచించి) ఓరి పిచ్చిపుల్లయ్యల్లారా! ఇదా సంగతి! తప్పు ప్రత్యక్షంగా దొంగతనం చేసేవాళ్ళే దొంగలు కాదురా ! బాధపడుతూ ఉండే పేదలకోసం కొంచెమైనా దానం చెయ్యకుండా స్వార్థంకోసం ధనం సంపాదిస్తూ దాన్ని దాచుకొనే వాళ్లు కూడా దొంగలే, అసలు అటువంటి వాళ్ళే పెద్ద దొంగలు.

వెంకట్రావు:- ఓహో! నువ్వుకూడా దొంగల ముఠాలో చేరావన్నమాట ! ఒరేయ్ రంగారావు పదపదరా మనం పోదాం వీడుకూడా దొంగల ముఠాలోని వాడేరా.

రంగారావు:- ఉండరా వెంకట్రావూ! తొందరపడకు. ఈ గోపాలరావునికూడా దేశపరిస్థితి వివరంగా అడిగితెలుసుకుందాం

ఒరేయ్ రంగారావూ! ఈ దొంగలదేశం విడిచిపెట్టి మనం వెళ్ళిపోవలసిందేనా ?

గోపాలరావు:- ఊరికే కంగారు పడకుండా అసలు విషయం తెలుసుకొని ఆ తరువాత మీ యిష్టం వచ్చినట్లు చెయ్యండిరా!

వెంకట్రావు:- అయితే ఆ అసలువిషయం ఏమిటో మాకుచెప్పు.

గోపాలరావు:- పేదలకి, ఇళ్ళూ-వాకిళ్ళూ లేనివాళ్ళకి. ఇంత తిండి దొరకాలంటావా? అక్కర్లేదంటావా ? ఈ ధనికులకి ఎన్ని మేడలున్నా, ఎన్ని భూములున్నా, ఎన్ని లక్షలున్నా, చాలటం లేదు కదా! పేదలకు గుడిసెలు అస్సలు లేకపోయినా డబ్బు, భూములు, మిల్లులు అన్నీ ఈధనికులొక్కరే కంట్రాక్టు తీసుకోవాలా? సాటిమనుషులు కడుపు నిండాతిండి, ఒంటినిండా గుడ్డ, ఉండటానికి ఇల్లాకూడా లేకుండా బాధపడుతూ ఉండడం మంచిదంటావా?

వెంకట్రావు:- ఏమిటి ఈ ఉపన్యాసమంతా? అసలుసంగతి చెప్పకుండా ఈ గొడవ అంతా దేనికి?

గోపాలరావు:- దేనికా ? నువ్వు అడిగిన ప్రశ్నకి జవాబుచెప్పటానికే! ధనికులు తమకవసరమైనదానికి తృప్తిపడి తమకన్నా లేనివారికోసం కొంతత్యాగం చెయ్యడం నేర్చుకోకూడదూ! చూడండి ! ఈ రైతురాజు వచ్చి ఆ దొంగని దండించకుండా వదలిపెట్టడంలోనే ఈ ధనికు లందరూ తమకున్న దంతా పోగొట్టుకోవడానికి బదులు కొంతైనా

తమకి మిగులుతుంది లేనిచో అసలే పోతుందనే అభి
ప్రాయంతో తమ చుట్టుపక్కల ఉండే బీదవారికి తమ
ధనధాన్యాల్లో కొంతభాగం ఇచ్చేస్తున్నారు. దీనివల్ల
దేశంలో మొదట కొంత అశాంతిగా ఉన్నా, కొద్దిరోజు
ల్లోనే దేశంలో ప్రజలంతా పరస్పరం ఎంతశాంతిగా
ఉన్నారో చూడండి.

వెంకట్రావు:- అయితే నేను ఇంతకాలం శ్రమపడి సంపాదించు
కున్న డబ్బంతా బీదవాళ్ళకి ఇచ్చివెయ్యమంటావా? అలా
ఇవ్వడానికి నేనేమీ వెఱ్ఱివాణ్ణి కాదు.

గోపాలరావు:- వెఱ్ఱివాడవు కాకపోతే మహాతెలివైనవాడవు
ఐయుండేరావు గనుక కూడా పట్టుకుని వెళ్ళవా?

వెంకట్రావు:- పట్టుకొని పోకపోతే ఈ సోమరి పోతులందరికీ
పంచి పెడతా ననుకున్నావా? ఈ బీదవాళ్ళందర్నీ
కష్టపడి సంపాదించుకోవద్దని ఎవరైనా అన్నారా? పనికి
మాలిన పాడుపనులుచేసి ఉన్నదికాస్తా తగలపెట్టుకున్న
ఈ సోమరులందరికీ మా డబ్బు పంచిపెట్టడంలో ధర్మ
మేముంది? మేమింత కష్టపడి సంపాదించుకున్న ఆస్తి
మేము దాచుకోవడానికి మాకు హక్కులేదా?

గోపాలరావు:- అదే పొరబాటు! మనం తెలివైన వాళ్ళమైతే
మన తెలివితక్కువ సోదరులకి మనశక్తికొలది తోడ్ప
డాలి. మనం కష్టపడి సంపాదించిన సొమ్ముతో మన
కంటె బీదవాళ్ళకి శ్రమపడి సహాయంచెయ్యాలి. అంతే

కాని కేవలం స్వార్థానికే మనం అర్థం పెట్టుకోనకూడదు. ఆ చెట్లని చూడండి. తమకాయల్ని, పళ్లని తాము దాచు కోకుండా ఇతరులకి ఎలా పంచిపెడుతున్నాయో! జ్ఞానం లేని చెట్లే తమస్వార్థాన్ని వదిలి పరోపకారం చేస్తూవుంటే జ్ఞానంగల మానవులు దోచుకోటం ధర్మమేనా. మనము ఎంత పరోపకారం చెయ్యాలో ఆలోచించండి! అందు కోసమే ధర్మాత్ముడైన ఆ రైతురాజు పేదలకి తిండి, బట్ట వృత్తి కల్పించ వలసిన బాధ్యత ధనికులమైన మనకంద రికీ ఉందని, ఇతరుల సంగతి ఆలోచించకుండా స్వార్థం తో తమ ధనాన్నంతనీ తాము దాచుకోవటమే దొంగ తనానికి మూలకారణమనీ చెప్పి ఆనాడు ఆ దొంగని శిక్షించకుండా వదలివేశాడు. దీనినిబట్టి పాఠం నేర్చుకొని మన ధనవంతులలో కొందరు తమ స్వార్థాన్ని తగ్గించు కోవాలని ప్రయత్నిస్తున్నారు గనుక దేశంలో శాంతి ఏర్పడుతోంది.

రంగారావు:- ఒరేయ్! వెంకట్రావూ! మొదట్లో నీ మాటలు విని కంగారుపడ్డాను కాని ఇప్పుడు గోపాలరావు చెప్పిన తరు వాత నాకు విషయమంతా వివరంగా తెలిసింది, అందు వల్ల రైతురాజు చేసినపని అద్భుతంగా చాలా బాగుందని నాకు తోస్తోందిరా!

వెంకట్రావు:- ఓహో! పిల్లికి ఎలుక సాక్ష్యం వచ్చినట్లు నువ్వు కూడా ఈ దొంగల మాటలికి "తందానతాన" అంటు న్నావా! అయితే మీరంతా కలసి నా దగ్గర ఉన్నది లాక్కుంటారా ఏమిటి!

గోపాలరావు:- ఇక్కడ దొంగిలించే దొంగలుగాని, దొంగిలించితే జైలులో పెట్టే పోలీసులుగాని లేరు. నీ అంతట నువ్వు ప్రేమతో నీదగ్గరఉన్న సొమ్ముతో కొంత నీ పొరుగు వారికి ఇచ్చి సుఖంగా ఉండదలచుకుంటే ఉండు. లేక పోతే ఇంకో దేశానికి వెళ్ళదలచుకుంటే వెళ్లు, నిన్ను నిర్బంధ పెట్టేవాళ్ళుగాని అడ్డు పెట్టేవాళ్ళుగాని ఎవరూలేరు.

వెంకట్రావు:- నేను మీలాగ వెఱ్ఱివాణ్ణికాను. మీరు ఇచ్చుకుంటే ఇచ్చుకోండి. మీరంతా పట్టి వెఱ్ఱివాళ్ళు. ఇది వెఱ్ఱివాళ్ళ రాజ్యం. నేను ఇక్కడ ఉండదలచుకోలేదు.

గోపాలరావు:- నీ ఇష్టంవచ్చినట్లు అనుకో. మాకేమీ అభ్యంతరం లేదు. వెనుకటి రోజులు పోయాయి. తోటిసోదరుల కష్టాల్ని గుర్తించి, తమకున్న విద్యనీ వివేకాన్ని సార్థకం చేసుకొని పరస్పరం స్నేహంతో ఉండి ధర్మంగా జీవించే నీదృష్టిలో వెఱ్ఱివాళ్ళైతే మేమంతా వెఱ్ఱివాళ్ళలాగే ఉంటాము. మానవత్వాన్ని మరచిపోయి స్వార్థంతో జీవించే మనుష్యులే తెలివైన వాళ్ళని నువ్వు అనుకుంటున్నావు. అయితే అటువంటి తెలివైన మీలాంటి వాళ్ళందరూ మమ్మల్ని విడిచి వెడితే వెళ్ళవచ్చు. మీ స్వార్థపరులంతా ఈ దేశంనుంచి విడిచిపొండి. ఇది వెఱ్ఱివాళ్ళ రాజ్యం. మేమంతా ముమ్మాటికీ వెఱ్ఱివాళ్ళమే।

వెంకట్రావు:- అవును! తప్పకుండా మీరంతా వెఱ్ఱివాళ్ళు! ఈ వెఱ్ఱివాళ్ళ రాజ్యంలో నేను ఒక్క క్షణమైనా ఉండదలచుకోలేదు. (అంటూ గబగబా వెళ్ళిపోతాడు.)

రంగారావు:_ ఒకేయ్ గోపాలరావూ! వెంకట్రావు వెడితే వెళ్ళాడు గాని నేను ఈ దేశంలోనే ఉంటాను. మనమంతా కలసి పేదవాళ్ళ హితంకోసం చేతనైన పనిచేద్దాం.

[తెర వ్రాలును]

[] ० []

## నాల్గవ రంగం

[సరోజిని, శాంతలు చెరియొక వైపు నుండి ప్రవేశిస్తారు]

సరోజినీ:_ ఏమే శాంతా! చాలా రోజులనుంచి కనబడటం లేదేం? ఏమిటి విశేషాలు ?

శాంత:_ విశేషాలకి లోటేముంది? రైతురాజు వచ్చినప్పటినుంచి ఎన్నో అద్భుతమైన మార్పులు జరుగుతున్నాయి; మొదట్లో ఈ రాజు మూర్ఖుడు, ఏదో సామాన్య రైతు అనుకున్నాము ; కాని ఈ రాజు పాలన వచ్చినప్పటినుంచి దేశంలో అశాంతి అంతా మాయమై పోయింది. దొంగలైనా లేకపోవటంవల్ల జైళ్ళు ఖాళీగాపడి ఉన్నాయి.

సరోజినీ:- ఆ! మహాగొప్పగా చెప్పావులే! దొంగలకి కావలసినవన్నీ ఇచ్చేస్తూవుంటే ఇంక దొంగలెందుకు ఉంటారు! పాపం ధనికులంతా మామూలు మనుషులై పోయారు. దొంగల కోరికలన్నీ తీర్చేరాజు బయలుదేరితే ఇంక జైళ్ళు ఖాళీకాక ఏమవుతాయి ! అదికూడా గొప్ప విశేషమేనా?

శాంత:- సరోజినీ! నువ్వు యింకా పాతకాలం మాటలు మాట్లాడుతున్నావు. కాని ఇలా చూడు! ఒక చెట్టునిండా పళ్ళు ఉన్నాయనుకో! అవన్నీ ఒక్కడే బలవంతంగా కోసుకుని "ఇవన్నీ నావే" అనటం మంచిదా? అందరూ కలిసి పంచుకోవటం మంచిదికాదూ? సృష్టిలో అందరూ సమానంగా అనుభవించుటకోసం పంటలు పండుతూ ఉంటే! ఏ కొందరో వాటిని మావని ఇతరులకి ఇవ్వకుండా దాచుకోవడం మంచిదేనా? ఇది ధర్మమేనా? ఈ విధంగానే దేశంలో వుండే సంపద అంతా ఏ కొద్దిమంది చేతుల్లోనో ఉండడం వల్లనే పేదలంతా నానాకష్టాలుపడి దొంగతనాలకి సిద్ధపడటం, వాళ్ళకు శిక్షలువేసి జైళ్ళకి పంపినా ఆ దొంగతనాలు తగ్గకుండా పెరిగిపోవటం జరుగుతోంది. ఇంతకీ పంటభూమి అంతా ఒకచోట పోగై ఉండకుండా అన్ని చోట్లా అందరికీ అందుబాటుగా ఉండేటట్లుగా ప్రకృతే చెల్లాచెదరుచేసి ఏర్పాటు చేసింది. అయినా మానవులు ఈ సందేశాన్ని గుర్తించకుండా తమకొరకే అంతా పోగుచేసి పెట్టుకోవాలని ప్రయత్నిస్తూ ఉంటారు. ఈ భూమికి నిత్యమూ సేవచేస్తూ ఉండే రైతులస్థితి ధనికుల ధనమును కూడబెట్టించే కూలీలస్థితి చాలా అధ్వాన్నంగా ఉంది. ఇది మన కెంత సిగ్గుకరం! మన అదృష్టం కొద్దీ ఇప్పుడు మనకు రైతేరాజు అయాడు. కనుక ఈ కష్టాలన్నీ, సర్దుబాటు అవుతున్నాయి.

సరోజిని:- ఏమో! ఇది నాకు అంతగా నచ్చడంలేదు. ప్రస్తుతం ఇవన్నీ సర్దుబాటుఅయినా, ఎప్పుడూ ఇలాగే జరుగుతుందని ఎవరు చెప్పగలరు?

శాంత:- ఎప్పటి సంగతో మనకెందుకు? అప్పుడు మనమూ- మనదేశమూ, శాంతితో- సిరిసంపదలతో తులతూగేటట్లు చేసుకోవాలి. భావిపౌరులు కూడా మనం చూపించిన మార్గాన్ని అనుసరించి ఎల్లప్పుడూ సుఖశాంతులతో విరాజిల్లుతూ ఉండగలరు.

సరోజిని:- సరేగాని, ఆ రైతురాజు వట్టి పల్లెమొద్దులా కనిపించుతాడు కదే! అందచందాలు అసలేలేవు! రాజఠీవి అంతకన్నా లేదు. పైగా అతనే స్వయంగా పొలంపోయి వ్యవసాయం కూడా చేస్తాడట కదా!

శాంత:- అసలు అందులో అతని తప్పేముంది? తాను రైతుగా ఉన్నప్పుడు ఏయే విషయాలు మంచివి అనుకునేవాడో వాటిని అతడే తాను రాజు కాగానే వదలివేసినట్లయితే ఇంక అతనికి విలువ ఏముంటుంది? అతడు స్వయంగా వ్యవసాయదారునిలాగ పనిచెయ్యకపోతే, దేశంలో పెద్ద చదువులు చదివి పెద్దవేషాలువేసి "మేము నవనాగరికులం" అని రైతులను కూలీలను అనాగరికులని అసహ్యించుకునే వాళ్ళంతా మట్టిలో దొర్లుతూ వ్యవసాయం పనులు చేస్తారా? ఈ రైతురాజు ఎండనకుండా వాననకుండా తాను స్వయంగా మట్టిలోపడి పనిచేస్తున్నాడు గనుకనే విద్యావంతులు, ఉద్యోగాలు చేసేవాళ్ళు, పోలీసులుగా ఉండేవాళ్ళు, అందరూ తప్పనిసరిగా పనిచేయవలసి వస్తోంది. లేకపోతే దేశంలో అసంతృప్తి బయలుదేరదా? వారు దేశమంతా సమ్మెలు, పోరాటాలు జరిపి శాంతికి భంగం కలిగించకపోయారా?

సరోజిని:- మాట్లాడితే నువ్వు ఏవో ధర్మపన్నాలకబుర్లు చెప్తావు గాని రాజులంటే, ఉద్యోగస్థులు అంటే ఎంతటివిగా ఉండాలి? వీరంతా మంచి మంచి వేషాలు వేసుకోకపోతే రాజ్య వైభవము, రాజ్యలక్ష్మి కళలు వెల్లివిరియుట యెల్లాగ?

కాంత:- అదిగో! రాజుగారు పొలం వెళ్ళేవేళ అయింది కాబోలు! ఇదే వస్తున్నారు. మనం అప్పైపుకి పోదాం. తరువాత ఈ విషయాలు మాట్లాడు కొందాంలే।

## ఐదవ రంగం

(రైతురాజు భుజంమీద పలుగు (గుణపము) పారలతో ప్రవేశిస్తాడు రైతురాజుకి కొద్దిదూరంలో పొలందృశ్యం కన బడుతూ ఉంటుంది.)

రైతురాజు:- నన్ను ఈ ప్రజలంతా ఆదేపనిగా చూస్తారెందుకో! నేనేమైనా వింతపని చేస్తున్నానా? జీవించడానికి ఆహారం కావలసినప్పుడు దానికోసం స్వయంగా పనిచేసుకోవడము సహజమేకదా। మేము రాజులమనుకొని ఆడంబరంగా పగటివేషాలు వేసుకొని, ఈ విశాలాకాశంక్రింద పనిచెయ్యక, మేడల్లోను స్వయంగా బంగారు సంకెళ్లు తగిలించుకుని కూర్చోవడం ఎంత కృత్రిమం (ఇటూ-అటూ పచారుచేస్తూ) మనుష్యుల్లో బుద్ధిమంతుడైనవాడు ఇతరులకి మార్గం చూపించడంకోసం రాజైనాడనుకొందాం। అయితే ఆ రాజు చెయ్యవలసిన కర్తవ్యం ఏమిటి? పెద్దయంత్రాన్నిబట్టి నడుస్తూఉండే చిన్న

యస్తుంటాయిలాగ ఈ ప్రాణుల్ని అందరినీ తయారు చెయ్యడమే అతనిపనా? ఎవరైనా తప్పుమార్గంలో నడుస్తూ ఉంటే సరియైనమార్గం అతడు చూపించాలేగాని ప్రాణులందరి స్వేచ్ఛనూ ఆలోచనా రహితమైన యంత్రాలుగా పరిణమించేటట్టు చెయ్యకూడదు. ప్రతివ్యక్తి సహాయపడేటట్టు చెయ్యటానికి రాజు ప్రయత్నించాలి. కేవలమూ ఒక్కడు చెప్పినట్టే అందరూ చేసేటట్టయితే ఈ సృష్టిలో మనుష్యులందరికీ బుద్ధి ఎందుకు ఇవ్వబడింది? కొందరికి మాత్రమే బుద్ధి, కొందరికి మాత్రమే కాళ్ళూ- చేతులూ, ఎందుకు ఇవ్వబడలేదు? మనుష్యులు తాము కృత్రిమమైన నీతి పద్ధతులకు లోబడి అదే గొప్పతనమని అను కొంటున్నారు. ఎంతవింత! చెట్లకి, పక్షులకి, జంతువులకి, రాజంటూ ఎక్కడాలేడే! తలకాయ, జ్ఞానము ఉన్నవన్నుకునే మనుష్యులకే మాత్రం రాజు ఎందుకు ఉండాలి? పోనీ, జ్ఞానం లేని చెట్లకి, పక్షులకి, జంతువులకి రాజు లేకుండా ఉంటే ఉన్నతమైనవాటికి జ్ఞానంగల మనుష్యులకి రాజెందుకు ఉండాలి? అందరూ జ్ఞానవంతులు కదా! ఎందుకీ ద్వేషం ఎందుకీ స్వార్థం! ఎందుకీ లోభం! ఈ స్వార్థానికీ, లోభానికీ, ద్వేషానికీ మూలమైన పరిస్థితులు కల్పించుకొని స్వార్థం పోలేదని, ద్వేషం పోలేదనీ, లోభం పోలేదనీ, అనుకుంటే ఏం లాభం! ("హాహాహా!" అని పకపక నవ్వుతూన్నా పోవడం) దొంగల్ని వదలిపెడితే దొంగతనాల కేసులు ఎక్కువై లోకంలో అశాంతి అధికమవుతుందని సామాన్య ప్రజలేకాక, మహామహా పెద్దలైన మంత్రులు విద్యావేత్తలుకూడా అనుకున్నారు. ఇప్పుడేమయింది?

అసలు దొంగలే లేకుండా పోయారు। పల్లెలంతా ఎవ
రంతటవారు దొంగతనాలు జరగటానికి అవకాశంలేకుండా
తమదగ్గర ఉండే ఆస్తిపాస్తులన్నింటిని పంచుతున్నారు.
ఇళ్ళన్నీ పల్లెలన్నీ శాంతి స్థానాలుగా మారాయి.
(చుట్టూ చూపిస్తూ) అదిగో! అక్కడ విద్వాంసులు
ఉద్యోగులు అంతా వ్యవసాయంపనులు చేస్తున్నారు.
ఇలాగ అంతటా వెళ్ళి ఒకసారి చూసివస్తాను.

(రైతురాజు నిష్క్రమించుచున్నాడు)

(కవి, డాక్టరు, వ్యవసాయపు దుస్తులతో ప్రవేశించుచున్నారు)

కవి:- ఏమండీ! డాక్టరుగారూ! నేనెప్పుడూ రోజంతా తలనొప్పి
తో బాధపడుతూ ఉండేవాణ్ణి. మీలాంటి డాక్టర్ల సలహా
లతో ఎన్నో బృంగామలకం సీసాలు, టానిక్కులైన
సీసాలు, టేబ్లెట్లు అంతకన్నా ఉపయోగించాను గానీ
ఏమీ తగ్గలేదు. ఈ వ్యవసాయంపనిలో పడినప్పటినుంచీ
ఎక్కడిది తలనొప్పి అక్కడే మాయమై పోయింది. ఇది
వరకు ఈ పిచ్చి ప్రాయములు, ముఖస్తుతుల కవనాలు,
సుకుమారపు పద్యరచనలు, పూజాదరింపులు, సును
చెక్కిళ్ళను పోలిన గ్రాంథికపు శబ్దాలు, బంగారు తీవె
యలను పోలిన ముంగురులకు ఉద్యానవనములను
తెల్పుటకు లేలేత పుష్పాంతకల మేలిముసుగులు దాల్చి
వీరియల, పువ్వుపువ్వునకు తిరుగు తుమ్మెదల వెన్నెల
తోటలన్నింటి తరంగాలలో విరిసిన పూల నాట్యంపై తేలి
యాడు విహారములు, పద్యాల కవితలు, వచన కవితలు

మినీకథలు, దీయాలు, ఖండికలు, ఇవన్నియు అనాదు నా మెదడులో మాత్రమే చీమలు-జెర్రులు పాకినట్లు తోచుచుండెడివి.

వాటి సహజ సాత్విక సౌందర్యానుభూతి నాకు అందరాని పండులాగ ఉండేది. కవులు స్వతః జన్మించుతారని, తయారు చెయ్యటంవల్ల ఎవరైనా కవులుకాలేరని పెద్దలు అంటారు. నేను ఇప్పుడో? సర్వ అనుభవంలోనికి ఆచరణలోనికి తెచ్చుకొని ఈ మలయసమీరాలలో, ఈ పచ్చిక బయళ్ళలో, ఈ మబ్బు దొంతరలమధ్య వెలుగు మెఱపు తీవలలో? తెలిమబ్బులలో, పున్నమివాటి పండు వెన్నెలలో విహరించుచు తెలియాకుండు మైమరచి పోవుచు- ప్రకృతిమాత ఒడిలో కూర్చొని ఆనంద సామ్రాజ్యాన్ని అనుభవించుతూ నిజమైన కవి సామ్రాట్టుగా నేడు అయినాను. మొదట్లో ఏమో అనుకున్నాను! ఇందు చేతనే కాబోలు! సహజ పాండిత్యసంపన్నులైన పోతన్నగారు "కాటుక కంటినీరు చనుకట్టు పయింబడ నేడ్చు" సరస్వతీ దేవిని దర్శించి "బాలరసాల సాల నవపల్లవ కోమలకావ్య కన్యకన్ కూళలకిచ్చి యప్పడుపు కూడు భుజింపం హాలికులైననేమి, గహనాంతర సీమల కంద మూల గౌద్దాలికులైన నేమి?" అని యుత్తమ కర్షకులైనారు. ప్రకృతిమాతను ఆ విధంగా సేవించారు. గను కనే వారి భాగవతం అటువంటి పాకానపడింది. దేశమంటే మట్టికాదని దేశమంటే మనుష్యులేనని, చేసివిద్దైనా చూపమని నినాదాలు చేస్తారుగాని ఒక్కరూ మట్టిలోనికి దిగక

మీద మనుష్యులలోనికి చొచ్చుకుపోకుండా కబుర్లుచెబుతూ క్లబ్బులలో పానీయాలు త్రాగుతూ వీథుల్లో దొర్లుతారు. త్రాగితేకాని కవిత్వం రాదంటారు. ఆచరణలేని ఆచార యోగ్యం లేని కృత్రిమ జీవితం జీవిస్తూ బడాయిలు కొడ్తారు. కానితానుచేయరు. రాస్తూ బహుమతులుకొడ్తూ మాత్రం డబ్బావాయించుకొంటారు.

డాక్టరు:- నిజమే, కవిగారూ! నాలోకూడా ఈ వ్యవసాయ జీవితం ఎంతో మార్పు తెచ్చింది. అదివరకు ఎవరికో జబ్బులు నయం చేద్దామని- అసలు నాయుద్దేశము అది కాదులెండి డబ్బుబాగా సంపాదించవచ్చునని ఆసుపత్రులు తెరిచి, ఎంతో తంటాలు పడేవాణ్ణి. కాని నిరంతరం డబ్బుకోసం ఆందోళన పడుతూ, అనారోగ్యంతో బాధపడుతూ దాన్ని నివారించుకోవటానికి టాబ్లెట్లు - గొట్టాలు మింగుతూ డాక్టరునైన నేనే మానసిక, శారీరక శాంతులు లేకుండా కాలం గడిపేవాణ్ణి! ఇంక ఇతరుల సంగతి వేరే చెప్పే దేమిటి? ఇప్పుడు సోమరిపోతులై రోగాలు తెచ్చుకున్న రోగులకి మందు ఇవ్వక్కర్లేదు. నేను డబ్బుకోసం ఆందోళనపడనక్కర్లేదు. కవిగారూ! అసలు నేను బాగా డబ్బు గుంజవచ్చుననే ఆశతో ఈ డాక్టరీవృత్తిలో దిగాను, ప్రజలకు రోగనివారణచేసి సేవ చెయ్యాలనే భావం ఎవరిలోనో కొందరిలోతప్ప నాలో ఏకోశానైనా ఉండేదికాదు. ఎంతసేపూ రోగులు తక్కువ మందివచ్చారు. "ధనము రాకపోతేనేమి - వారంతా ఆరోగ్యంగా ఉన్నారుగదా" అని సంతోషించుటకుబదులు

దుఃఖంతో నుండేవాళ్లు. ఆహా! ఈవేళ ప్రకృతిమాత
ధన్వంతరిలాగ ఎటువంటి జీర్ణ రోగాలైనా ఎల్లా తగ్గి
స్తోందో కదా! "నాటజీర్ణేన వినారోగః" అనిపెద్దలు అన్నా
రుగదా! అట్టి అజీర్ణము రాకుండా శరీర పరిశ్రమ చేస్తే
శరీరంలో ఏభాగానికీ రోగం రాదు. ఒకవేళ వచ్చినప్ప
టికీ, "లంఘనం పరమౌషధం" అని చెప్పినట్లు ఒక లంఘ
నం చేస్తే సరిపోతుంది. లేకపోతే ఎవరో ఒక డాక్టరు
కొంచెం సలహాచెప్తే సరిపోతుంది. తప్పనిసరి నైతేనే
గాని ఆపరేషన్ జోలికి పోకుండా మానవ సేవకై ఈ
వృత్తిని అవలంబించినవారు చాల అరుదుగా నున్నారు.
ఇప్పుడు నేను శ్రమచేస్తూ గాలిలోను, మట్టిలోను నీళ్ళ
లోను, ఎండలోను తిరుగుతూ ప్రకృతి చికిత్సను నేర్చు
కొని నిజమైన డాక్టరును అయి నా దగ్గరికి వచ్చిన రోగు
ల్నికూడా డాక్టర్లుగా చెయ్యగలుగుతున్నాను. ఏం కవి
గారూ! అ సైతురాజది మొద్దుబుర్ర, మొండిపట్టుదల
అనుకొని బలవంతంగా ఈ పనిలోకి దిగాం కదూ! నిజంగా
అతడు మనపాలిటి దేవుడైనాడు. రండి! రండి! మన
మంతా ప్రకృతిమాత ఒడిలో సోదరులతో కలిసి కేరింతా
లాడుతూ పెరిగిపెద్దవాళ్ళమై మోక్షలక్ష్మీ స్వయంవరంలో
భాగస్వాములౌదాము. అదిగో! అటు చూడండి! మన
ఇన్స్పెక్టరుగారు కూడా ఇటే వస్తున్నారు! (ఇన్స్పెక్టరు
వైపు తిరిగి) నమస్కారమండి! ఇన్స్పెక్టరుగారూ!

ఇన్స్పెక్టరు:- (ప్రవేశించి) నమస్కారమండీ డాక్టరుగారూ, కవి
గారూ! ఎంతో ఆశ్చర్యకరంగా ఉంది! చూశారా!

ఇదివరకు మాలో మానవత్వమే లేకుండా పోయింది. దయాదాక్షిణ్యాలు, ప్రేమభావాలు నశించిపోయాయి. ఎంతసేపూ ఆ నేరస్తుల్ని విచారణ చెయ్యడం, అందుకోసం ఎన్నెన్నో మాయోపాయాలు పన్నడం, వీటిని గురించి ఆలోచనలోనే కాలం గడచిపోయేది. ఎవరిని చూస్తే వాళ్ళే మా కంటికి నేరస్థులుగా కనబడేవారు. ఒకరిని చంపడం, మేము చావడం ఇదే మా పనిగా ఉండేది, "శాంతిని స్థాపిస్తున్నాము, దేశాన్ని రక్షిస్తున్నాము" అని పైకి చెప్తూ గొప్పపేరుతో ఉండేవాళ్ళము కాని నిజమైన అశాంతిని కలిగించేది మేమే! న్యాయమైన హక్కుల కోసం ప్రజలు పోట్లాడుతూ ఉంటే, పోలీసులకి మానవత్వం మరచిపోయేటట్లుగా ఆర్డరిచ్చి ఆ ప్రజల మీద నిర్దాక్షిణ్యంగా లాఠీచార్జీలు చేయించేది మేమే! ఆహా నిజమైన శాంతి ఈ నాడు ఈ శాసనాలులేని రాజ్యములోనే మనం పొందుతున్నాము. అప్పుడు ఆ యూనిఫారాలు, ఆ బూట్లు తొడుక్కోలేక చచ్చేవాళ్ళం! ఈవేళ ఎంత హాయిగా బ్రతుకుతున్నాం! ఆ పల్లకాయ ధిల్లులు వదలిపోయి కోటి మానవులలో మానవులమై చక్కగా అందరమూ కలిసిమెలిసి ఉంటున్నాం. ఆ నాటి కోడెళ్ళ జీవితం పోయింది. కవిగారూ! డాక్టరుగారూ! రండిపోదాం! బంగారు పన్నెల సంధ్యాదేవతని ఆరాధించుతూ సహజసుందరమూ, సస్యశ్యామలమూ అయిన ఈ క్షేత్రాల్లో విహరించుతూ భూమాతనిసేవించి మనజీవితాల్ని ధన్యం చేసుకుందాం నడవండి!

(ముగ్గురూ వెళ్ళిపోతారు)

(విమర్శకుడు, ప్లీడరు ప్రవేశిస్తారు)

విమర్శకుడు:- ప్లీడరుగారూ! "పరోపదేశే పాండిత్యం" అన్నట్లు ఇదివరకు ఇతరుల పుస్తకాల్ని విమర్శించడమే పనిగా పెట్టుకొని కవులు సరిగా పాత్రపోషణ చేశారా? ఔచిత్యానికి భంగం లేకుండా వర్ణనలు ఉన్నాయా? లేదా అని విమర్శిస్తూ ఉండేవాణ్ణి, కాని నా జీవితపాత్ర నిర్వహణ సరిగా ఉందో లేదో, నా జీవిత నిర్వహణలో ఔచిత్యం ఉందోలేదో, ఆనాడు చూసుకోలేక పోయానేఅని ఇప్పుడు సిగ్గుపడు తున్నాను.

ప్లీడరు:- అవునండి! విమర్శక మహాశయా! మీరు చెప్పింది అక్షరాలా నిజం! ఈక్రొత్తరాజు వచ్చి కోర్టులు ఎత్తివేసి నప్పటినుంచీ భూమితల్లి సేవచేసే అదృష్టం మనకి సిద్ధించింది. ఇదివరకు చేల సరిహద్దుగట్ల కొఱకు, నీటి పారుదల కొరకు మొదలైన ఈ తగాదాలను పెంచడమే మా పనిగా ఉండేది, క్లయింట్లు తెచ్చిన కేసు న్యాయమైనా సరే, అన్యాయమైనా సరే ఆ విషయం పట్టించుకోకుండా అది న్యాయమే అని వాదించడం మాకర్తవ్యం అనుకునేవాళ్ళం. ఈ కోర్టులు ఎత్తివేసి నప్పటి నుంచీ తప్పుచేసిన వాడినిపట్టుకుని ఊరిపెద్దలు నలుగురూ కలిసి వాడిని చీవాట్లు పెట్టడంతోటే వాడు తనతప్పు ఒప్పుకొని తన జీవితాన్ని దిద్దుకోవడ జరుగుతోంది. లేకపోతే ఇంతకు ముందు మావలలోపడి ప్రతివాళ్ళు మూడు కోర్టులు తిరగకుండా ఊరుకునేవారా? ఒకళ్ళుతప్పుచేసి నలుగురి

ముందు తల ఎత్తుకొని తిరగలేనివారు కూడా జాగీరాల సాయంతో- ధనబలంతో పోరాటాలు పెడుతూ పెంచుకుని ఎప్పుడు చూచినా కోర్టులక్కలై తిరుగుతూ ఉండేవారు ఈ వేళ ఆ దుస్థితి పోయింది. అంతంత పెద్దపెద్ద 'లా' పుస్తకాలు చదివి మా మెదడులు మొద్దుబారి పోయాయని ఇప్పుడు నాకు తోస్తోంది.

విమర్శకుడు:- ఇదివరకు పుస్తకాలలోని వ్రాతలకీ, ఆచరణకీ ఏమీ సంబంధం అక్కర్లేదని మేము విశ్వసించే వాళ్ళం అసలు ఆ పుస్తకాల్లో వ్రాతలు ఆచరణకే కాదనుకునే వాళ్ళముండీ శ్రీధరుగారూ ! రాముని పాత్రలోని సత్య సంధత, గాంభీర్యము మొదలైన గుణాలవల్ల అది ధీరోదాత్త నాయకుని పాత్ర అయినదని విమర్శించి ప్రశంసించడమే కాని, ఒక్కనాడయినా ఆ సద్గుణాలు మనము అలవరచు కోవాలని అనుకొన్నామా ?

శ్రీధరు:- అవునండీ! ఇప్పుడు వెనుకటి జీవితాన్ని గురించి ఆలోచిస్తే ఆ అన్యాయపు కేసుల్ని నెగ్గించటంకోసం ఎట్లా వాదించామా ? అని నాకు ఆశ్చర్యం వేస్తోంది. ఏనాడో జహంగీరు చక్రవర్తి దగ్గరకు గోవువచ్చి న్యాయగంట లాగగా దానికి ఆయనన్యాయం చేయించాడని, తన భార్య చాకలిని చంపగా, అట్లే అవతలభర్తనుకూడా చంపవచ్చునని చాకలిభార్యకు తీర్పుచెప్పాడని ఎన్నడైనా ఆలోచించామా ? అనాడు డబ్బుకోసం ప్రాకులాడడమే పరమ పురుషార్థం అనుకునేవాళ్ళం!

34



విమర్శకుడు:- మొదట ఈ వ్యవసాయం మనకి పెట్టిగాను. బలవంతంగాను తోచినా, ఇప్పుడు దీంట్లో వుండే కళని మనం గుర్తించగలిగాం. చదువు విజ్ఞానం కోసమూ, సత్యాసత్య వివేకం కోసమూ ఉపయోగించాలేగాని జీవిత పోషణచేసే వృత్తిగా ఉపయోగించరాదనే విషయం అనుభవ పూర్వకంగా ఇప్పుడు అర్థమయింది. అందుకనే "కృషితో నాస్తి దుర్భిక్షం" అన్నారు పెద్దలు. నేడు నూటికి ఏ పదిమందో అక్షరాస్యులు ఉంటేనే నిరుద్యోగం ఇంతగా పెరిగిపోయింది ఇంక నూటికి నూరుపాళ్ళు చదువుకున్న వాళ్ళయితే ఇక వేరేచెప్పాలా ! అందుకే "జీవిత పోషణకోసం వృత్తి- విజ్ఞానంకోసం విద్య" అని టాల్‌స్టాయివంటి మహాత్ములు చెప్పారు.

శ్రీధరు:- నాకు ఇప్పుడు తలుచుకుంటూ ఉంటే నవ్వువస్తోంది. న్యాయము సత్యము ముక్కుకి సూటిగా ఉంటాయి. దాని కోసం ఇన్ని కోర్టులా! డొంకతిరుగుడుగా చెప్పి అసత్యాన్ని సత్యంగా నిరూపించటానికే ఈ కోర్టులు! నాలుగువేళ్ళ కుర్రవాడికి తెలిసిన న్యాయం మనకి తెలియదు కదా! ఇంక చాల్లెండి! వెనుకటి సంగతులన్నీ తలచుకొని ఇప్పుడు బాధ పడటం ఎందుకు ? నడవండి ! అదిగో అరుణోదయం అవుతోంది. ఉషాదేవి తన సువర్ణసుందర కిరణాలతో మనల్ని ఆహ్వానిస్తోంది. పదండి! ధర్మక్షేత్రమైన మనక్షేత్రంలోకిపోయి చెమటపట్టేటట్లు శ్రమచేద్దాం!

( ఇద్దరు నిష్క్రమింపుతారు. )

## ఆ ర వ రం గం

(ఒకరైతు పొలముగట్టున గడ్డికోస్తూ ఉంటాడు. వెంటనే ఇంకోరైతు అక్కడికి పరిగెత్తుకుంటూ వచ్చి తగాదా ప్రారంభిస్తాడు.)

పుల్లయ్య:- ఏమిరా వెంకయ్యా! నీకేంకళ్ళు కనిపిస్తునాయా? లేదా? నాచేనుఏదో, నీచేనుఏదో, తెలుసుకోకుండావచ్చి నాచేను గట్టునున్న గడ్డి ఎందుకు కోస్తున్నావు?

వెంకయ్య:- ఆదేమిట్రా పుల్లయ్యా! అలా ప్రేలుతావు! వెర్రి పుల్లయ్య కబుర్లు చెప్పకు! ఈ గట్టు నాదీ కాని నీ దెలా అవుతుంది? ఈ గట్టు మా తాత ముత్తాతల కాలం నుంచీ మాహక్కు భుక్తాలో ఉంది! అట్టిమాటలు రానియ్యకు, నీ బెదిరింపులకి బెదిరేవాణ్ణి కాదు!

పుల్లయ్య:- ఆ ఖాళ్లే చెప్పావు? నువ్వే అంత మొనగాడవైతే నేనేనా చేతకానివాణ్ణి! ఇదిగో ఇప్పుడు నాగట్టు గడ్డి కోసి చూడు ఏం చేస్తానో!

వెంకయ్య:- కోస్తానా కోసిచూపిస్తాగా? ఒకవేళ నేనేగదా బలవంతుణ్ణని అనుకుంటున్నావేమో? నీకుబలంఉంటే ఉండవచ్చు. కాని కోర్టులో నీబలం ఏమీ పనికిరాదు.!

పుల్లయ్య:- అదా నీ పొగరు! నువ్వు కోర్టుకెక్కితే నేమమాత్రం ఎక్కలేనా? నేనేనా అంత చేతకానివాడిని! మూడుకోర్టులు తిప్పి ముప్పు-తిప్పలుపెట్టి మూడు చెరువుల నీళ్లు తాగిస్తే గాని నేను ఊరుకుంటానా?

(ఇద్దరూ కలబడి ఒకరినొకరు తోసుకుంటూ ఉంటారు. ఇంత లో రామయ్య అనే ఒక పెద్దమనిషి అక్కడికి వస్తాడు.)

రామయ్య:- (ఇద్దరినీ విడదీసి) ఏమిరా వెంకయ్యా. ఎందుకీ పోట్లాట! (పుల్లయ్యవైపు తిరిగి) నువ్వైనా ఊరుకోరా పుల్లయ్యా!

వెంకయ్య:- చూడు రామయ్యా! నా గడ్డి నేను కోసుకుంటూ ఉంటే ఈ పుల్లయ్య నాకు అడ్డువస్తున్నాడు! అంతేగాక మూడు కోర్టుల కెక్కించి ముప్పుతిప్పలు పెట్టి మూడు చెరువుల నీరు త్రాగించుతాడట! నేను మాత్రం చేతగాని వాడినా! వాడిని ఏం చేస్తానో చూడు! నన్ను వదిలిపెట్టు రామయ్యా! ఈ పుల్లయ్యకి ఇప్పుడే బుద్ధిచెప్తాను. (అంటూ పుల్లయ్యమీద పడబోతాడు)

రామయ్య:- ఏమిట్రా ఈ పోట్లాట! కాస్త గడ్డికోసం మీ బంధుత్వాన్ని ప్రేమని మంట కలుపుకుంటున్నారరా! ఇది వరకులాగ కోర్టులవెంట తిరగటానికి ఇప్పుడు కోర్టులేవు లేంది! కోర్టులు ఎత్తేసి అప్పుడే చాలాకాలమైంది. పాపం మీకీసంగతి ఇంకా తెలియదు కాబోలు! ఆ రైతురాజు ధర్మమా అని కోర్టులు పోయాయి. ఆ కోర్టులతోపాటే తగాదాలు చచ్చాయి! ఇంక నోరుమూసుకొని ప్రేమతో కలిసి మెలిసి మెలగండి!

పుల్లయ్య:- కోర్టులు ఎప్పుడు పోయాయి! పోతేపోనీ! ఊళ్ళో నలుగురితోటీ చెప్పి అయినా వీడిపని పట్టిస్తేగాని నేను వదలను.

వెంకయ్య:- చూడు రామయ్యా! వీడు నాగడ్డి నన్ను కోసుకో నివ్వకుండా ఎంత హంగామా చేస్తున్నాడో!

రామయ్య:- ఇంక చాలించండి మీ తగాదా! తెంపాలిదానికి పలా గురు దగ్గరికి వెళ్ళాలా! ఎవరైనా వింటే నవ్విపోతారు. పెదవగడ్డికోసం కోట్లాది అమూల్యమైన బంధుత్వాన్ని ప్స్నేహాన్ని పాడుచేసుకోకండి! అంతగా కావలసివస్తే నా బీడులో కోలెడంత గడ్డిఉంది; వెళ్ళి అదికోసి తెచ్చుకోండి

పుల్లయ్య:- నాకు గడ్డిలేకనా? అబ్బే! వీడికంత పంతమెందుకని కాని!

వెంకయ్య:- పంతంలేదు- గింతంలేదు! నాగడ్డి నేను కోసుకోవడం తప్పా?

రామయ్య:- అవును! అటువంటి పనికిమాలిన పంతాలతోనే జీవితాలన్నీ కోర్టులకి బలిఅయి పోతున్నాయి. ఊళ్లో పెద్దలు చెప్పినట్లు వింటే ఈ తగాదాలే లేవు! అసలు పెద్ద లెందుకు! మన జ్ఞానం ఏమై పోయింది.

వెంకయ్య:- మహా మంచిమాట చెప్పావు రామయ్యా! (పుల్లయ్యతో) ఒరేయ్ పుల్లయ్యా! చూడు! ఈ గడ్డి నీదే అయితే నువ్వే కోసుకో! ఎందుకీ లేనిపోని తగాదా! ఇదిగో అంతగా నీకు ఇంకా అవసరమైతే నా బీడులోది కూడా కొంత కోసుకో!

పుల్లయ్య:- ఒరేయ్ వెంకయ్యా! నాకు మాత్రం ఎందుకంత గర్వం! నువ్వు నీ బీడులో కోసుకోమంటున్నావు గాని అవసరమైతే నీకే మాచేలోది కోసిస్తాను, తీసుకో!

రామయ్య:- భేష్! భేష్! వెంకయ్యా! పుల్లయ్యా! ఇలాగ ప్రేమతో త్యాగంతో ఉంటే మనం మనుష్యులమే కాకుండా దేవతలంతటా కాగలము. ఈర్ష్యలు వచ్చి మనల్నందరినీ పాడుచేశాయి. ఇంకవాటిపీడ వదలిపోయిందిలెండి!

వెంకయ్య, పుల్లయ్య:- (ఏకకంఠంతో) అవును రామయ్యా! మహామంచిమాట చెప్పావు! మనమంతా ఇలాగే స్నేహముగా ఉంటూ మనలోమనమే తగాదాలన్నీ సర్దుకుంటూ ఉండాలి. అప్పుడు రాజు దేవుడిలాగావచ్చి మనకు స్నేహంలోను, ప్రేమలోను ఉండే విలువనునేర్పి మళ్ళీ మనల్ని మనుష్యులుగా చేశాడు.

రామయ్య:- అవును నిజమే! రండిపోదాం! ఇంక మనం విరోధ భావం లేకుండా ఈప్రేమరాజ్యంలో ఆనందాన్ని పొందుదాము.

(అందరూ నిష్క్రమించుతారు)

[తెర వ్రాలును]

[] ० []

# ఏ డ వ ర ం గ ం

(శత్రురాజు రాజ్యానికి పొరుగున ఉన్న రాజ్యాన్ని పాలిం చుతూ ఉండేరాజు తన మంత్రితో ప్రవేశిస్తాడు.)

శత్రురాజు:- ఏం మంత్రిగారూ, విశేషాలేమైనా ఉన్నాయా?

మంత్రి:- ఏంచెప్పను మహారాజా! మన పొరుగు దేశపు రాజు చచ్చిపోయిన తరువాత ఎవడో ఒక మూర్ఖుడైతు రాజ య్యాడు. మనంవెళ్ళి ఆ మూర్ఖరాజుని జయించి మన రాజ్యాన్ని విస్తరింపచేసుకోవటానికి ఇప్పుడే మంచి తరుణం. దీన్ని వ్యర్థం చేసుకో కూడదు.

శత్రురాజు:- అయితే ఆ రాజుకి సైన్యం ఎంతఉందో నువ్వు అంచనావేసి తెలుసుకున్నావా? తెలివైనరాజు తన శత్రువుల బలాబలాల గూర్చి తెలుసుకుని మరీ ముందుకు వెళ్ళాలి. ఇందులోనే రాజనీతి అంతా ఇమిడిఉంది. లేక పోతే తరువాత మనం పశ్చాత్తాప పడవలసి వస్తుంది.

మంత్రి:- అవును మహారాజా! నేనేమంత తెలివి తక్కువ వాణ్ణి కాదు. అన్ని విషయాలు తెలుసుకొని రమ్మని గూఢ చారుల్ని పంపాను. అవన్నీ తెలుసుకున్న తరువాతనే మనము దండెత్త వచ్చును.

(ఇంతలో ఒక గూఢచారి ప్రవేశిస్తాడు)

గూఢచారి:- జయము! జయము మహారాజా!

మంత్రి:- (గూఢచారిని చూచి) ఓహో! నువ్వా! (మహారాజుతో) మహారాజా! ఇతడే నేను మన పొరుగుదేశానికి పంపిన

గూఢచారి. ఇతనిద్వారా మనకు అక్కడి విశేషాలన్నీ తెలుస్తాయి. తమరు సావధానంగా వినండి. గూఢచారీ అక్కడి విశేషాలేమిటో చెప్పు!

గూఢచారి:- మహారాజా, ఆ రాజ్యంలో ఎక్కడచూసినా సేనలే కనిపించవు. మందుగుండు నిల్వచేసుకునే కొట్లు, ఆయుధాగారాలు అంతకంటే కనపడవు, అంతా ఎవరికి వారు విలాసాల్లో మునిగిఉన్నారు. మనకి ఇదే సమయం. ఆ రాజ్యాన్ని సులభంగా వశపర్చుకోవచ్చు.

మంత్రి:- మహారాజా! విన్నారా! ఆ రాజు పట్టి మూర్ఖ రైతు. చదువేలేని పల్లెటూరు రైతుని రాజ్య సింహాసనం మీద కూర్చోబెడితే అతనికేం తెలుస్తుంది! అతని కేమైనా ఎకనామిక్స్ తెలుసునా? యుద్ధతంత్రం తెలుసునా, రాజ్య రక్షణ తెలుసునా? రైతు గనుక ఎంతసేపూ పొలం దున్నుకుంటూ ఉండటమే అతనికి తెలిసిన విద్య. కనుక మనం ఆలస్యం చెయ్యకుండా యుద్ధం చెయ్యటానికి బయలుదేరాలి. సరే, గూఢచారి నువ్వు పోవచ్చును.

(గూఢచారి నిష్క్రమించును)

శత్రురాజు:- మంత్రీ! నువ్వు వెంటనే సేనల్ని ఆయత్తపరచు. ఎందుకైనా మంచిది గనుక సేనాపతిని జాగ్రత్తగా వ్యవహరించమని చెప్పు నాలుగు వైపుల నుంచి ఒక్క సారి ముట్టడి జరిగేటట్లు ఏర్పాటుచెయ్యాలి. రాత్రికిరాత్రే ఆ రాజ్యపు పొలిమేరలోచేరి తెల్లవారేసరికి ఒక్కసారిగా

## ఏడవ రంగము

హఠాత్తుగా శత్రువులమీదపడి ఆక్రమణ చెయ్యాల్సి తెలి సిందా:

మంత్రి:- చిత్తము: మహారాజా! శాతకు దగ్గుల పేర్చబడినా: ఈ పేదలకి విషయాలన్నీ బాగా తెలుసు. తమ ఆజ్ఞానుసారమే అన్నీ జరుగుతాయి.

శత్రురాజు:- సరే: ఇంకపోయి జాగ్రత్తగా సేవలన్నీ నడిపించు.

మంత్రి:- చిత్తము: మహాప్రభూ!

(తెర పడుతుంది)

## ఎనిమిదవ రంగం

(రైతురాజు ఒంటరిగా కూర్చుని ఏదో ఆలోచిస్తూ ఉంటాడు)

రైతురాజు:- నేటికి క్రమక్రమంగా ఈ దేశంలో శాంతి నెల కొన్నది. కొల్లగొట్టే దొంగతనాలు తగ్గిపోయాయి. ఆహా! విజ్ఞానవంతులమని పేరుపెట్టుకున్న ఈ రాజకీయ వేత్తలు కోరుకొన్న, ప్రళయాన్ని సృష్టించే దేశాన్ని వంశదుష్టితో శత చేసారు: దేవ్వుడు కరెన్సీనోట్లు సృష్టించి విలువలేని కాగితాలకి, వెండి- బంగారాలకి అధికమైన విలువకల్పిం చారు. అన్ని వస్తువుల్ని - అందరికీ విద్యనుకూడా- ధనంగా మార్చి పేరుతుని ప్రజలంతా పరమ లోభులై పోయారు.! ఈ ధనాన్ని - ఈ కరెన్సీనోట్లని- రద్దుచెయ్యటంతో ప్రజ లలో మళ్ళీ త్యాగబుద్ధి, ధర్మగుణం అంకురించాయి

హహహహా! అవునుమరి! "ఈ పండించిన ధాన్యాలు ఎంత కాలం నిలవ ఉంటాయి! మహా ఉంటే మూడేళ్ళకదా! ఈ మాత్రం భాగ్యంకోసం రోజూ చిలకలతోటీ- ఎలకల తోటీ బాధపడటం ఎందుకు?" అని ఒకటి రెండేళ్ళకు తమకి కావలసిన ధాన్యాలు ఉంచుకొని మిగిలినవన్నీ దానధర్మాలు చేసేస్తున్నారు. దీనివల్ల వాళ్ళల్లో ఒకరంటే ఒకరికి అసూయాద్వేషాలుపోయి పరస్పర ప్రేమ విశ్వాసాలు పెరుగుతున్నాయి. అందువల్ల దళారి వ్యాపారాలు నశించాయి. ప్రతి యిల్లు ఒక అన్నసత్రంగా మారిపోయింది. చదువుకున్నామని గర్వించే రాజకీయవేత్తలు దేశాన్ని ఎంత అల్లకల్లోలస్థితికి తీసుకు వచ్చారో కదా! అందుకనే "చదువుకున్న వాడికంటే చాకలివాడు మేలు" అని పూర్వులు అన్నారు.

(ఇంతలో ద్వారపాలుడు ప్రవేశిస్తాడు)

ద్వారపాలుడు:- జయము జయము మహారా.... (అంటూ నాలుక కొరుక్కొని) రైతురాజా!

రైతురాజు:- ఏమయ్యా! వెనుకటి జయజయనాదాలు, వంగి వంగి సలాములు ఇంకా మరచిపోలేదా! చూశావా, అలవాటు ఎంత చెడ్డదో!

ద్వారపాలుడు:- నిజమేనండి రైతురాజుగారు! మీరువన్నీ తరతరాలనుండివస్తున్న కృత్రిమ గౌరవాల్ని భేదభావాల్ని తుదముట్టించారు. కాని కళ్ళాద్దాలమంది మాలో పాతుకొని పోయిన అలవాట్లు ....

రైతురాజు:- సరేలే! దానికేంగాని, ఇప్పుడు వచ్చిన పని ఏమిటో చెప్పు.

ద్వారపాలకుడు:- ఎవరో ఇద్దరు వచ్చారండి! వారిది విదేశమట! బి.ఏ.లు యమ్.ఏ.లు ప్యాసయినారట! వారిదేశంలో నిరుద్యోగం ఎక్కువగా ఉన్నదట! ఇక్కడ ఏమైనా ఉద్యోగాలు దొరుకుతాయేమోనని వచ్చారట! వారు తమ దర్శనం కోసం వేచియున్నారు.

రైతురాజు:- మన దేశంలో ఉద్యోగాలే ఎత్తివేశాముగదా! విద్యలు విజ్ఞానానికేగాని డబ్బుకోసం వ్యాపారంకోసం గాదుగదా, ఇక్కడ నిరుద్యోగులేలేరు. వ్యవసాయపు పనుల కోసము, చేతిపరిశ్రమలకోసం, ఎంతమంది వచ్చినా చాలరు. ఇక్కడ ఒకరివృత్తి వారలు చంపట మంటూ లేదుగా! రమ్మను, వారికి కావలసినన్ని పనులు చెప్పుదాము.

ద్వారపాలుడు:- చిత్తము అని (నిష్క్రమించును)

(ఇద్దరు విదేశీయులను లోపలికి తీసికొనివచ్చి ద్వారపాలకుడు మరల బయటికి వెళ్ళిపోవును.)

విదేశీయులు:- మహారాజా! నమస్కారం!

రైతురాజు:- రండి! దయచేయండి! ఇక్కడ మహారాజులు సేవకులు అనే భేదం ఏమీలేదు. మేము ఏదోపని చేసుకుంటూ ఉండి అవసరమైనప్పుడు కావలసినసలహాలు చెప్తూఉండే బాధ్యం మాత్రమే.

44



విదేశీయుడు:- అదంతా తమ ఉదారస్వభావమండి !

రైతురాజు:- సరేగాని, ప్రస్తుతం మీరువచ్చిన పని ఏమిటో చెప్పండి, మీ ప్రయాణాలు సుఖంగా సాగాయా?

విదేశీయుడు:- ఇంకా చెప్పాలా! దేశమంతా శాంతిగానే ఉన్నాయి. హాయిగా పంటపొలాలు పచ్చగా ఉన్నాయి. మాదేశంలో ఎక్కడ చూచినా పక్షపాతాలు, దైన్యం, కష్టాలు కూడా వింటానికైనా శాంతిలేకుండా ఉంటాయి. కాని ఇక్కడ ఎంతో శాంతిగా ఉన్నాయి.

రైతురాజు:- అవునండి ! ఇక్కడి వాళ్ళందరూ ఒక ఊళ్ళోఒకరు ఇంకో ఊళ్ళో ఇంకొకరు ఉద్యోగాలు వ్యాపారాలు చెయ్యరు. అందుచేత ఎవరూ ఎక్కువగా ప్రయాణాలు చెయ్యవలసిన అవసరంలేదు. ఎవరో కొంతమంది పెద్దవాళ్ళు తప్పులు మొదలైనవారు తీర్థయాత్రల కోసం, దేశంలోని వింతలు చూడటంకోసం ప్రయాణాలు చేస్తూ ఉంటారు. అందుచేత మాదేశపు రైళ్ళలో పగలుగాని, రాత్రిగాని నిద్రలేకుండా నిలువు కాళ్ళతో నిలబడి ఉండవలసిన అవసరం లేదండి, సరేకాని, మీరు వచ్చినపని ఏమిటో చెప్పండి,

విదేశీయుడు:- అయ్యా. మాదేశంలో ఉద్యోగాలు దొరక్క తిండికి సరిగ్గా దేవులాడుతూ పిల్లల్ని పోషించలేక చస్తున్నాము. ఎన్ని పంచవర్షప్రణాళికలొచ్చినా ఎన్ని మిల్లులొచ్చినా నిరుద్యోగం పెరిగిపోతూనే ఉంటోంది.

రైతురాజు:- మాకా భయంలేదు! ప్రతి ఇల్లూ గృహపరిశ్రమలతో నిండి ఉండిగదా. దంచుకునే వారు, వడికేవారు, నేసేవారు కలరు. కుమ్మరులు, కమ్మరులు, ఎన్నో వృత్తులు చేసుకునే వారు ఉన్నారు "కులవృత్తికి సాటిరావు గువ్వలచెన్నా" అన్నట్లు మాకు వృత్తులకు లోటులేదు. అందువల్ల మీరు కూడా కావాలంటే ఏదో ఒకవృత్తి చేసుకోవచ్చు. లేదా, కావలసినన్ని భూములు ఉన్నాయి. గనుక దున్నుకొని వ్యవసాయం చేసుకోవచ్చు. చేతులతో కాళ్ళతో చేసికొనగలయన్ని పరిశ్రమ లున్నాయి

విదేశీయులు:- మేము ఇదివరకు వీటికి అలవాటుపడి లేముకదా! కనుక ఇవి చెయ్యలేమేమోనండి!

రైతురాజు:- మీకేం పరవాలేదు. నాలుగు రోజుల్లో మావాళ్ళు మీకు ఉపాయలన్నీ నేర్పేస్తారు! చేస్తూ ఉంటే, క్రమంగా అదే అభ్యాసం అవుతుంది. అంతేగాని మా దగ్గర ఉద్యోగాలు మాత్రం లేవు.

విదేశీయులు:- సరేలెండి! మీరు చెప్పిన ప్రకారమే చేస్తాము ఇంతకన్న మరొకటి చేసేదేముంది! అయితే మేము ఎక్కడికి వెళ్ళాలో కాస్త చెప్పండి.

రైతురాజు:- ఎవరక్కడ! ఒక్కసారి ఇటు రావయ్యా!

ద్వారపాలుడు:- (ప్రవేశించి) చిత్తము ఏమి సెలవు!

రైతురాజు:- వీరిని తీసుకువెళ్ళి మన గ్రామస్థులకి పరిచయం చేసి వీరికి కావలసిన భూమిఇప్పించి, పరిశ్రమంతా నేర్పించే ఏర్పాటు చేసిరా!

ద్వారపాలుడు:- చిత్తము.

(అని విదేశీయులను వెంటబెట్టుకొని నిష్క్రమించుతాడు. మంత్రి హడావడిగా పరుగెత్తుకొనివచ్చి రాజుకినమస్కరించి నిలబడుతాడు.)

చైతురాజు:- ఏమిటి మంత్రిగారూ! అంతకంగారుగా వచ్చారేం?

మంత్రి:- ఇంకేముందండీ! కొంపమునిగిపోయింది. నేను ఎంత చెప్పినా వినారుకాదు. మీలుకిలంకా తీసివారే కారు. దేశములో అన్ని సంగతులూ ఎలాగో వర్తమానాలు అయినాయి కాని......

చైతురాజు:- అసలు సంగతేమిటో చెప్పండి ఆలోచించుదాం.

మంత్రి:- ఇంకా ఆలోచనకి అవకాశం ఎక్కడఉందండి! ఇప్పుడు మన రాజ్యానికి నీళ్ళు వదులుకొని కూర్చోవలసిందే! శత్రురాజులు మనదేశం మీదకి దండెత్తివస్తున్నారట! ఇంకేముంది? మీరు నేను ఎంతచెప్పినా ..!

చైతురాజు:- ఓస్! ఇంతేనా! ఈ మాత్రానికే ఇంత కంగారు పడతారేం? శాంతంగా ఓర్పుతో ఉండాలి.

మంత్రి:- ఓ పూల కొంప మునుగుతూ ఉంటే - రాజ్యాన్ని శత్రురాజులు ఆక్రమించేస్తూ ఉంటే - ఇంకా శాంతమూ ఓర్పూనా?

చైతురాజు:- మనల్ని సృష్టించిన దేవుడే తనని తిట్టేవాళ్ళనైనా శాంతితో సహించుతూ ఉంటే ....!

మంత్రి:- అయితే మమ్మల్ని కూడా ఓర్పుతో చేతకానివాళ్ళలా ఉండమంటారా? ఇదీ ఒకరు చెప్పేదేమిటి?

రైతురాజు:- అయితే పోనీ, మంత్రిగారూ! ఆ శత్రురాజు వచ్చి మన రాజ్యాన్ని ఆక్రమించుకొని ఏమిచేస్తాడు?

మంత్రి:- ఏమి చేస్తాడంటారేమిటి? మన దేశాన్ని లాక్కొని తన రాజ్యంలో కలుపుకుంటాడు.

రైతురాజు:- అయితే మన భూముల్ని నెత్తిన పెట్టుకుని వాళ్ళ దేశానికి మోసుకు పోతాడంటారా? లేకపోతే మన రాజుల్ని, లోకుల్నీ, అంతాయెందుకు కమ్మరం కుమ్మరం వగైరా పనిముట్లన్నీ తీసుకుపోతాడా? పోనీ తీసుకుపోగలిగితే తీసుకుపోనీ! అక్కడ పనిలేక తిండి బట్ట లేక చస్తూయే వాళ్ళందరికీ పనిదొరుకుతాయి. పుష్కలంగా ప్రజలకు తిండి బట్ట దొరుకుతుంది.

మంత్రి:- మీ కింకా తెలియడంలేదు. వాళ్ళు మనల్ని బానిసలుగా చేసి వేస్తారు. మన రాజ్యాన్ని బానిస రాజ్యంగా చేసి వేస్తారు.

రైతురాజు:- ఇతర దేశాల్లో కేంద్రీకృతమైన యంత్రాలు ఉంటాయి. వాటిని స్వాధీన పరచుకోవడం తోటే ఆ దేశము ఆ దేశప్రజలు బానిసత్వంలో పడిపోతారు. కాని మన దేశములో ప్రతి గ్రామానికి ఆ గ్రామమే స్వయంపోషకంగా ఉంటుంది. ఎవరికివారే స్వయంపోషకులై ఉంటారు. కనుక మనదేశప్రజలు బానిసలుకావలసిన అవసరంలేదు.

మంత్రి:- అయితే ఏమంటారు ?

చైతురాజు:- నేను అనేది ఏముంది ! వాళ్ళకి ఆక్రమించు కోవా అని ఉంటే ఆక్రమించుకోనివ్వండి కాకాఅనుకుంటే వాళ్ళ కికూడా మనతోపాటు పనులు చూపించి ఉంచుకోనవచ్చు

మంత్రి:- సరే, మీ పిచ్చి మీదే ! ఇంక నేను చెప్పేదేముంది?

చైతురాజు:- అపుకండి ! ప్రతిమనిషికీ ఏదో ఒకపిచ్చి ఉండక పోదు కదా? మంత్రిగారూ! మీరు ఆందోళన పడకుండా వెళ్ళి మీరు ప్రశాంతంగా ఉండండి

మంత్రి:- ఆందోళనపడి మాత్రం చేసేదేముంది? అంతా ముంచుకు పోతుంటే ఏ ఇటువంటి రాజు....

(అంటూ తలగోక్కుంటూ వెళ్ళిపోతాడు)

(తెరపడును.)

## తొమ్మిదవ రంగం

(ఆడపిల్లలు పుస్తకాలతో పలకలతో ప్రవేశిస్తారు)

భీముడు:- ఒరేయ్ రాముడూ! మనఊరు పొలిమేరలో ఫిరంగు చప్పుళ్ళు వినిపిస్తున్నాయి. అక్కడేం జరుగుతోందిరా ?

రాముడు:- ఏం జరుగుతోందో నాకు కూడా తెలియదురా వెళ్ళి చూద్దాం రండిరా ! సినిమా పేవరు హాళ్ళ షో రేమో

శ్యాముడు:- సినిమావాళ్ళు కాదురా? భీముడూ! మావాళ్ళు ఇప్పుడే పొలంనుంచివస్తూ చూశారట. వాళ్ళంతాపేకాటు లోపల వేసుకున్నారని చెప్పాడు.

భీముడు:- ఓరి వెర్రిబద్దమ్మా! అయితేవాళ్ళు పగటివేషగాళ్ళు కాబోలురా! నిరుడు మనవూరువచ్చి మహామంచి వేషాలువేసి వెళ్ళారుకదురా? మళ్ళీ వాళ్ళే ఈవేళకూడా వచ్చారు కాబోలు.

రాముడు:- అయితే మరీమంచిది. పదండర్రా మనమంతా అక్కడికి వెళ్ళి చూద్దాము.

శ్యాముడు:- అదిగో బాజాలచప్పుడు మనకిదగ్గరగా వినిపిస్తోంది. వాళ్ళుఇటేవస్తున్నారు కాబోలు చూద్దాం పదండి.

(సైనికులంతా యూనిఫారం డ్రస్సులు వేసుకుని తుపాకులు పట్టుకుని మార్చింగుచేస్తూ ప్రవేశిస్తారు.)

కమాండరు:- లెఫ్ట్, రైట్, లెఫ్ట్, రైట్! రైట్టరన్!
(బడి పిల్లలంతా వాళ్ళ ఎదుటికివచ్చి వింతగావాళ్ళనుచూస్తూ నించుంటారు)

సైనికుడు:- మేజర్ జనరల్‌గారు! మనం ఎవరితో యుద్ధం చెయ్యాలి.

మేజర్‌జనరల్:- నేనుకూడా అదే ఇపుడు ఆలోచిస్తున్నాను. (బడి పిల్లలవైపు తిరిగి) మీరంతా ఎందుకు అలాగ చూస్తూ వరుసగా నించున్నారు. !

భీముడు:- వీరుడు మా ఊరికి పగటివేషగాళ్లు వచ్చారండి!
మీరు కూడా వాళ్ళలాగే ఎంతచక్కగా వేషాలు వేశారు!

రాముడు:- ఇటు వంటి పగటి వేషాలు మేము కూడా వెయ్య వచ్చాన్నండి!

మేజర్ జనరల్:- ఏమిటి? పగటి వేషాలు ఏమిటి! మేము ఎవ రమ్మో మీకు తెలుసునా!

శ్యాముడు:- మీరెవరో మాకు తెలియదండి

మేజర్ జనరల్:- మేము శత్రుసైనికులం. మీ దేశాన్ని ఆక్రమించడానికి వచ్చాం.

కృష్ణుడు:- శత్రువులంటే ఏమిటి? మేము మా బడిలో పిల్లలకీ పిల్లలకీ ఎప్పుడూ కొట్టుకుంటూ ఉంటాము! అలాగే మీరూ మీరూ కొట్టుకుంటూ ఉంటారా! మీకూ మాకూ తగాదా ఏమున్నదండీ! మనమంతా కలిసి మెలిసి స్నేహంగా ఉండి ఆడుకో కూడదూ?

మేజరు జనరల్:- ఓరేయి కుర్రవాళ్ళూ! అప్పుడు మీకేమీ తెలియదు. మీరు మీ బాటని బడికి పోయి చదువుకోండి. మీరు పెద్దవాళ్ళయితే అన్నీ తెలుస్తాయి.

కొందరు పిల్లలు:- అమ్మబాబో! కొట్టుకోవడమే పెద్దవాళ్ళ పని అయితే అసలు మేం పెద్దవాళ్ళం కానేకామండోయి!

భీముడు:- ఓరేయ్ పదమండిరా, బడికి వేళ దాటిపోతోంది! ఇంకా ఆలస్యమైతే పంతులుగారు ఉపవాసం చేస్తారు.

(పిల్లలంతా కలిసి బడికి వెళ్ళిపోతారు.)

1-వ సైనికుడు:- ఏమండోయ్ మేజరు జనరల్‌గారూ। ఇదేమి యుద్ధమండీ। ఈ దేశంలో ఎక్కడా సైనికులే కనిపించరే ఎవరితో యుద్ధం చెయ్యాలో తెలియటంలేదు. ఇళ్ళల్లో గాని గుళ్ళల్లో గానీ ఎక్కడైనా సైనికులు దాగారేమో జాగ్రత్తగా చూడరండి।

(ఆ సైనికులు అటూ ఇటూ చూచుకుంటూ ముందుకు వస్తూ ఉంటారు.)

2-వ సైనికుడు:_ ఏమండి జనరల్‌గారూ। ఈ దేశములో సైనిక్ లేరేమో, అసలు సైనికులేని ఈ దేశంలో యుద్ధం చెయ్యటం ఎల్లాగో తెలియటంలేదు.

మేజరుజనరల్: అయినా పరవాలేదర్రా। మనకేమీ ప్రతిఘటన లేదు. కనుక బజార్లు, ఇళ్ళూ లూటీచేద్దాం నడవండి.

సైనికుడు:_ ఈవూరిలో అసలు బజారులే కనిపించటం లేదండీ।

మేజర్ జనరల్:- (విసుగుతో) బజార్లు లేకపోతే ఇళ్ళే లూటీ చేద్దాం నడవండి. ముందుగా తుపాకులు ఆకాశంలోకి పేల్చి చూడండి ఎవరైనా వస్తారేమో.

(అని అంతా నిష్క్రమింతురు)

[] ◦ []

(ఇద్దరు రైతులు మాట్లాడుకుంటూ ప్రవేశిస్తారు.)

సుబ్బారావు:- ఒరేయ్ రామారావు! ఎవరో శత్రుసైనికులు వచ్చి మన ఇళ్ళు దోచుకొని పోతారట!

రామారావు:- పోనీలేరా సుబ్బారావు! మనం ధనధాన్యాల్ని ఎక్కువగా కూడబెట్టుకోకూడదని రైతురాజుగారి ఆశయం కనుక మనకి కావలసింది మాత్రమే అట్టేపెట్టుకొని మిగతా దంతా ఎలాగూ దానధర్మాలు చేస్తూనే ఉన్నాం. మనకి శత్రువులూ మిత్రులూ ఒకటే. అసలు ఈ ప్రపంచంలో శత్రువులు అనేవాళ్ళు లేనేలేరు. వాళ్ళకి ఎన్ని కావలిస్తే అన్నీ తీసుకు వెళ్ళమందాము.

సుబ్బారావు:- అవునురా బాగానే జ్ఞాపకం చేశావు. మనంమరచి పోదామనుకున్నా పూర్వకాలం నుంచీవస్తూఉన్న స్వార్థ పిశాచం మధ్య మధ్య మళ్ళీ ప్రవేశిస్తూనే ఉంటుంది.

(ఇద్దరు సైనికులు ఒకమూట ఈడ్చుకుంటూ ప్రవేశిస్తారు

ఒకసైనికుడు:- అబ్బా! ఈ మూటలు ఎవరు మోస్తారు! ఏదో చక్కమని తుపాకి మీటనొక్కి యుద్ధం చెయ్యడం చేతనవునుగాని ఈ మూటలు మొయ్యడం ఎవరికి చేతనవుతుంది! ఎక్కడా చూడలేదు ఇటువంటి యుద్ధం! ఈ యుద్ధం మనకెట్లు దాపురించిందిరా!

రెండవసైనికుడు:- ఈ వెధవమూటలు మనం మొయ్యలేములా! పదపోదాం ఇంటికి! ఈయుద్ధం మనంచేయలేము.

సుబ్బారావు:- ఏమండీ మీకు మాటలు మొయ్యడం అలవాటు లేదను కుంటాను. మీకు ఎత్తు కోవడానికి సాయం చెయ్యమంటారా? మీకు ఓపిక ఉంటే కావలసినన్ని మూటలు పట్టుకు వెళ్ళవచ్చు.

మేజర్ జనరల్:- (కోపంతో ప్రవేశించి) ఏమిటర్రా? ఏమిచేస్తున్నారు?

సైనికుడు:- అయ్యా! ఇటువంటి యుద్ధం మేము చెయ్యలేమండీ।

మేజర్ జనరల్:- (కోపంతో) ఈ యుద్ధం చేసి తీరవలసిందే బస్తాలు మొయ్యలేకపోతే ఇళ్ళకు నిప్పుపెట్టండి.

రామారావు:- అయ్యా జనరల్‌గారూ! ఇళ్ళకి నిప్పుముట్టించడం ఎందుకండీ? సంవత్సరమంతా కష్టించి పండించిన ధాన్యమంతా కాలిపోతే మీ కేం లాభం? మీ కేం కావాలో అవి పట్టుకెళ్ళండి. మా కేమీ అభ్యంతరంలేదు. మీరంతా మాసోదరులే కదా! కాని వ్యర్థంగా తగలబెట్టడం వల్ల ఎవరికేం లాభంవస్తుంది?

సుబ్బారావు:- అవునండీ జనరల్‌గారూ! మా వాళ్ళు చెప్పినట్లు మీకు కావలసినన్ని బస్తాలు పట్టుకు వెళ్ళండి, మేము వద్దనం, కాని వృథాగా ఎందుకు బొగ్గుపాలు చేస్తారు! మేము వద్దంటేగదా?

మేజర్ జనరల్:- వీల్లేదు! వీల్లేదు! మా యుద్ధం పద్ధతే అటువంటిది. నిప్పుఅంటించి తీరవలసిందే,

1-వ సైనికుడు:- అయ్యా! జనరల్‌గారూ! ఈపోరులు చెప్పింది లాగానే ఇంద్రధర్మ వృథాగా పోరుచేస్తే లాభమేముంటుంది?

2-వ సైనికుడు:- అవునండీ, వృథాగా పోరుచేస్తే లాభమేమి ఉంది?

మేజర్ జనరల్:- అలాగ పిలువకండి. ఓ తెలివితక్కువలారా తేల్చుకోండి!

అర్దరు సైనికులు:- (ఏకకంఠంతో) జనరల్‌గారూ! మీకు నమస్కారమండీ! మీరు ఎంత చెప్పినా, మేము ఇటువంటి అమానుషమైన యుద్ధం చెయ్యలేము. మీ ఆజ్ఞకీ మీకు ఒక నమస్కారం! ఇదిగో మేము వెళ్ళిపోతున్నాము. ఇంక సెలవు. (అని సైనికులందరూ వెళ్ళిపోతారు.)

మేజర్ జనరల్:- (దిగ్భ్రాంతిపోయి) ఏమిటిది? నా ఆర్డరు తిరస్కరించి వెళ్ళిపోతున్నారా, ఈ క్షణంలో! నా భటులే నా ఆర్డరును మన్నించటం లేదు. (ఆలోచించి) అవును! ఈ దేశంలోని ప్రతి ప్రజా హృదయం ముందు శాంతి జీవిత లక్ష్యాలను ఏ ఒక్కరూ మానవుడు కోరటం కాదా అయిపోయింది. సరే మంచిది! ఈ స్వార్థపరులైన రాజుల ఆజ్ఞలను నేను మాత్రం ఎందుకు మన్నించాలి? ఈ యుద్ధం వల్ల ఏమీ ఉపయోగం లేదు. ఇక్కడ నాకు చాలా గొప్ప అనుభవం కలిగింది! నేను రాజుతో చెప్పి ఇకనైనా ఈ హింసక జీవితంనుండి విరమించుకోవడం మంచిది.

(నిష్క్రమించును)

## పదకొండవ రంగం

(ఇద్దరు స్త్రీలు మాట్లాడుతూ ప్రవేశిస్తారు).

లక్ష్మి:- ఏమే కమలా! ఏమిటీ కోలాహలం!

కమల:- తెలియదుటే! మన దేశాన్ని ఆక్రమించుకోవాలని
వచ్చిన శత్రురాజులతో యుద్ధం [illegible] చక్రవర్తి
పాలం నిద్దుపకుని వెళ్ళిపోయారు, [illegible] మనవాళ్ళు;
అంతా [illegible] ఉత్సవం జరుపు[illegible]తున్నారు.
అదుగో! ఇటే వస్తున్నారు! మనం కూడా ఆ అరుగుమీద
కూర్చుని చూద్దాంరో!

[ముందు, వెనుక ప్రజలు_ మధ్యన రైతురాజు_ అందరూ
జై జై నినాదాలు[illegible] ప్రవేశిస్తారు.]

కొంతమంది ప్రజలు:_ మహా[illegible] రైతురాజుకీ—
మరికొందరు ప్రజలు: [illegible]
కొందరు:- కాపవంతేని [illegible]—
మరికొందరు:_ జై!
కొందరు:_ ప్రపంచం[illegible]నిరంతర[illegible]నాలు—
మరికొందరు:_ పోవాలి[illegible]
కొందరు:- కలెన్నిస్తో[illegible]—
మరికొందరు:- ఎత్తి[illegible]
కొందరు:_ అందరూ సహా[illegible]
మరికొందరు:_ వెలగా[illegible]
కొందరు:- స్వార్థం, లో[illegible]ం—
మరికొందరు:_ నశించాలి!

కొందరు:- విద్యను విజ్ఞానం కొరకు—
మరికొందరు:- ఉపయోగించాలి।
కొందరు:- గుమస్తా విద్యలు—
మరికొందరు:- పోవాలి।
కొందరు:- సర్వోదయం—
మరికొందరు:- వర్ధిల్లాలి।
అందరు:- ప్రేమరాజ్యం గ్రామరాజ్యం వర్ధిల్లాలి।

సమాప్తము

